# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


లోపలి పేజీలో



పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్


ఏలూరు | సంపుటి:01 | సంచిక:91 | శుక్రవారం | మార్చి 28, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana


# పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు వదిలేలోపే పునరావాసం పూర్తి





-2026 డిసెంబర్ నాటికి పునరావాసం...2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి

-రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల అకౌంట్లో జమ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది

-మాది మాయ మాటలు చెప్పే ప్రభుత్వం కాదు.. చెప్పింది చేసి చూపించే ప్రభుత్వం

-గత ప్రభుత్వంలో మిమ్మల్ని పట్టించుకున్న నాథుడే లేడు

-అర్హులైన ప్రతిఒక్కరికీ పరిహారం అందిస్తాం...

ఆదాయం, జీవనప్రమాణాలు పెంచేందుకు చర్యలు

-పోలవరం నిర్వాసితులతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి చంద్రబాబు

-వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడ్డామన్న నిర్వాసితులు

ప్రజాభూమిప్రతినిధి,పోలవరం:- 'పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. 2027 నాటికి పునరావాసం పూర్తి చేయాలని సంకల్పంతో ముందుకెళ్తున్నాం. వీలైతే పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు వదలకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం. 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి, 2026 డిసెంబర్‌కే పునరావాసం కల్పించం కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని అధికారులను కోరుతున్నా. అందుకు అవసరమైన సిబ్బందిని ఇస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు గురువారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. అనంతరం నిర్వాసితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.

### ఖర్చుచేసే ప్రతిపైసా నిర్వాసితులకే చెందాలి

2014లో మేము అధికారంలోకి రాకముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రూ.4,311 కోట్ల పరిహారం చెల్లించాం. కానీ 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదు. కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవు. పోలవరం పూర్తవ్వాలంటే తెలంగాణలోని 7 ముంపు మండలాలు ఏపీలో విలీనం చేయాలని అప్పట్లో ప్రధాని మోదీని ఒప్పించాం. వీలైనంత వరకు మీకు న్యాయం చేసి ఆదుకోవాలని ముందుకెళ్లాం. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లో రూ.829 కోట్లు జమ చేశాం. 2014-19 మధ్య మా ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోదని ప్రతిపక్షంలో ఉన్న జగన్ రూ.10 లక్షలు పరిహారం ఇస్తానన్నాడు...ఇచ్చాడా.? ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఒక్కపైసా బాధితులకు రూపాయి కూడా ఇచ్చింది లేదు. కనీసం వరదలు వచ్చినప్పుడు కూడా మిమ్మల్ని పట్టించుకోలేదు. మళ్లీ రానున్న రోజుల్లో మీ దగ్గరకు వచ్చి అది చేస్తాం... ఇది చేస్తాం అని చెప్పి మీ వద్దకు వస్తారు. గత పాలకులు పోలవరం ప్రాజెక్టుకు ఏ గతి పట్టించారో చూశాం. 2019లో మా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేది. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగి పోయాంది. రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయింది. ఇప్పుడు మళ్లీ రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృథా చేశారు. ఖర్చు పెట్టే ప్రతిపైసా మీకే చెందాలి.

మిగతా 2లో

## నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా శాసనసభలో రేవంత్ రెడ్డి తీర్మానం

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:- నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పునర్విభజన వల్ల జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలు నష్ట పోయే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొన సా గించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలను 153 కు పెంచాలని సభలో వ్యాఖ్యానించారు.ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలని డిమాండ్ చేశారు. జనాభా నియంత్రణపై కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయని, ఉత్తరాది రాష్ట్రాలు పాటించలేదని తెలిపారు. ప్రస్తుతం పునర్విభజన జనాభా ప్రాతిపదికన జరుగు తోందని, అలా చేస్తే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని ముఖ్యమంత్రి అన్నారు. జనాభా ప్రాతిపదికన చేసే నియోజకవర్గాల పునర్విభజనకు అంగీకరించేది లేదని ఇటీవల డీఎంకే నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో తీర్మానం చేసి నట్లు చెప్పారు. జనాభా ఆధారంగా పునర్విభజనను వాజ్‌పేయి కూడా వ్యతిరేకిం చారని గుర్తు చేశారు. ప్రస్తుతం లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24 శాతం ప్రాతినిధ్యం ఉందని, పునర్విభజన జరిగితే 19 శాతానికి పడిపోతుందని తెలిపారు. జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలు ఒకే మాటపై ఉండాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం పెట్టే తీర్మానానికి పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ శాసనసభ నియోజకవర్గాలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో స్పష్టంగా ఉందని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు నియోజకవర్గాలను పెంచలేదని ముఖ్యమంత్రి అన్నారు.

## పవన్ కల్యాణ్ మీవాళ్ల తీరే అంత?మీకు ఆ హక్కు ఉందా?: వైఎస్ జగన్ ధ్వజం

2



## ప్రజలకు మళ్లీ ఐదేళ్ల తర్వాత స్వాతంత్ర్యం లభించింది



2



## 2047 నాటికి మురికి వాడల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

-విజన్ 2047 పదిసూత్రాల అమలుతో రాష్ట్రంలో అన్ని రంగాలు ముందజ ఖాయం

-ముఖ్యమంత్రి విజన్ కు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము

-అర్బన్ డెవలప్ మెంట్ కు కేంద్రం బడ్జెట్ లో నిధులు కేటాయించడం హర్షనీయం

-పట్టణాల అభివృద్ధికి ప్లానర్ లు,ఆర్కిటెక్ట్ లు తమ -వంతు సహకారం అందించండి..మంత్రి పొంగూరు నారాయణ

## రాష్ట్రంలో పారదర్శక విధానాలకు పాతర



2



## పోలవరాన్ని సర్వనాశనం చేసింది చంద్రబాబే


## నిర్యాణము



జననం 15-06-1948

మరణం 13-03-2025

కీ॥శే॥ డా॥ అరుణాచలం మాణిక్యవేల్ (అన్నాజి) గారు

ప్రముఖ పారిశ్రామికవేత్త

మా తండ్రిగారైన కీ॥శే॥ డా॥ అరుణాచలం మాణిక్యవేల్ (అన్నాజీ) గారు

ఛైర్మన్ కమ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,

భారతి కన్స్యూమర్ కేర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్

ది. 13-03-2025 గురువారం నాడు "స్వర్గస్థులైనారు" కావున

ది. 28-03-2025 శుక్రవారం, గుంటూరు, గోరంట్ల, మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్డు, 2వ ఫేస్ లోని 'శ్రీ కన్వెన్షన్' నందు "పెద్దకర్మ" కార్యక్రమం జరుగును. కావున తెలియపరచడమైనది.

విందు : మధ్యాహ్నం గం. 12-00 లకు

ఇట్లు, కుమారుడు

పర్విన్‌రాజ్ మాణిక్యవేల్ మరియు కుటుంబ సభ్యులు.

ప్రజాభూమి

## పలాస టీడ్కో ఇళ్లకు డిపాజిట్ చేసిన వారికు ఆందోళన అవసరం లేదు

ప్రజాభూమి పలాస:
పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్ లో ఎల్లనిర్మానాలకు సంబంధించి టి ఐ డిసిఓ ఇల్లు కేటాయింపులపై పలు దరఖాస్తులు వచ్చాయని కమిషనర్ ఎన్ రామారావు తెలిపారు.




ముఖ్యంగా అర్బన్ లేఅవుట్లలో లబ్ధిదారులకు బిల్లులు సమస్యలపై దరఖాస్తు వచ్చే అన్నారు టి ఐ డి సి ఓ ఇళ్ల కోసం సొమ్మును డిపాజిట్ చేసిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు

## పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు వదిలేలోపే పునరావాసం పూర్తి

మొదటిపేజీ తరువాయి

ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలి తప్ప దుర్వినియోగం చేయకూడదు.గత పాలకులు పోలవరం నిధులు మళ్లించా రునేను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశాను. 33 సార్లు ప్రాజెక్టును సందర్శించాను. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం. కొందరి పేర్లు తొలగించా రని బాధితులు చెబుతున్నారు... విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం చెల్లిస్తాం... ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వం. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలకులు ఇతర అవసరాలకు మళ్లించారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తయి ఉంటే మీరు ఈ పాటికే స్థిరపడేవారు. పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తయి ఉంటే రూ.2,500 కోట్ల ఆదాయం వచ్చేది. దాన్ని కూడా ఆలస్యం చేయడంతో అదనపు భారం పడి ఖర్చు కూడా పెరిగింది. మా ప్రభుత్వంలో మాయమాటలు చెప్పేవారు లేరుపునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటాం మీరు బ్రహ్మాండంగా ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించారు. మీరు ధైర్యంగా ఉండండి.

ఇది మీ ప్రభుత్వం... మనందరి ప్రభుత్వం. మంచిని మంచిగా చెప్తే మరింత మంచి జరుగుతుంది. మంచి చేసిన వారికి సహకరించకపోతే తప్పే అవుతుంది. ఈ ప్రభుత్వంలో దళారులు, దొంగలు, మోసగాళ్లు, మాయ మాటలు చెప్పేవారు అస్సలు లేరు. చేసే పని మాత్రమే చెప్పి చేసి చూపిస్తాం. ప్రాజెక్టు కోసం గిరిజనులు ఎక్కువ త్యాగం చేశారు. ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.75 వేలు అదనంగా మన కూటమి ప్రభుత్వం అందిస్తోంది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## పోలవరాన్ని సర్వనాశనం చేసింది చంద్రబాబే

**-అబద్ధాల్లో అందరి కంటే పెద్ద..**
**నిజాల్లో అందరి కంటే చిన్న**
**-మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫైర్**

ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు:

పోలవరం ప్రాజెక్టును సర్వనాశనం చేసింది చంద్రబాబే అని మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్ధాలు చెప్పడంలో అందరికన్నా పెద్దవారని, నిజాలు చెప్పడంలో అందరికన్నా చిన్నవాడంటూ ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు అంశానికి సంబంధించి గుంటూరు నుంచి ప్రెస్ మీట్ లో మాట్లా డిన అంబటి.. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత రెండోసారి పోలవరం వెళ్ళారని,. చంద్రబాబు అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు పరుగులు తీస్తుందని ఆయన అనుకూల పత్రికలు రాసిన విషయాన్ని అంబటి గుర్తు చేశారు. '2014 లో అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరాన్ని 2018కి పూర్తి చేస్తామని అప్పటి మంత్రులు చెప్పారు. వైఎస్ జగన్ పాలనలో పోలవరం నత్తనడకన నడిచిందని చెప్తున్నారు. చంద్రబాబు నాయుడు అవకాశం వచ్చినప్పుడల్లా వైఎస్ జగన్ పై బురుద జల్లుతున్నారు. 2019లో మళ్లీ మేము అధికారంలోకి వచ్చినట్లయితే 2020- 21లో పోలవరాన్ని పూర్తిచేసే వాళ్ళమని ఆయన చెప్పటం విడ్డూరంగా ఉంది. అసలు పోలవరాన్ని సర్వనాశనం చేసింది విధ్వంసం చేసింది చంద్రబాబు నాయుడు. వైఎస్ జగన్ హయాంలో పోలవరం పనులు శరవేగంగా నడిచాయి. చంద్రబాబు నా యు డు అబద్ధాలు చెప్పటంలో అందరికన్నా పెద్దవాడు. నిజాలు చెప్పటంలో అందరికన్నా చిన్నవాడు. జగన్ పాలనలో పోలవరం నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి మళ్ళించారని చంద్రబాబు నాయుడు చెప్తున్నాడు. పోలవ రం నిధులు ప్రభుత్వానికి మళ్ళించినట్లు రుజువు చేస్తే చంద్రబాబుకు సాష్టాంగ నమస్కారం చేస్తాను. పోలవరం నిర్మాణ సమయంలో చంద్రబాబు చేసుకున్న ఒప్పందం ఏంటో తెలుసా?, ముందు రాష్ట్ర ప్రభుత్వం పోలవరం కోసం డబ్బులు ఖర్చు పెడుతుంది ఆ డబ్బులను కేంద్రం తర్వాత రీయింబర్స్ చేస్తుంది. అలాంటప్పుడు నిధులు మళ్ళించడం ఎలా సాధ్యమవుతుంది?, పోలవరం రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పోలవరానికి అన్ని అనుమతులు తీసుకువచ్చారు. అసలు కేంద్ర ప్రభుత్వం కట్టాల్సిన పోలవరాన్ని చంద్రబాబు నాయుడు మేమే కడతావని ఎందుకు ఒప్పందం చేసుకున్నారు'? అని అంబటి ప్రశించారు.

## ప్రజలకు మళ్లీ ఐదేళ్ల తర్వాత స్వాతంత్ర్యం లభించింది

**- పాలనలో ప్రజలందరికీ మంచే జరుగుతుంది**
**-మహిళలు ఆర్థికంగా బలంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయం**
**-2వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి వెల్లడి**

ప్రజాభూమిప్రతినిధి,కుప్పం:

ప్రజలకు మళ్లీ ఐదేళ్ల తర్వాత స్వాతంత్ర్యం లభించిందని, కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు జరుగుతుందని నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు గారి పాలనా సామర్థ్యం గురించి రాష్ట్ర ప్రజలకు తాను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పారిశ్రామికవేత్తలు ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారంటే అందుకు చంద్రబాబు గారిపై ఉన్న నమ్మకమే కారణమన్నారు. 2వ రోజు కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మోడల్ కాలనీ, కృష్ణదాస పల్లి, జరుగు గ్రామాల్లో నారా భువనేశ్వరి పర్యటించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి పాల్గొ న్నారు. మహిళలు తమపై తాము నమ్మకం పెట్టుకుని ధైర్యంగా ముందడుగు వేయాలని సూచించారు. అందరికీ సంక్షేమంఎన్నికల్లో గెలుపు కోసం కొందరు సాధ్యం కాని హామీలు ఇస్తారు. కానీ చంద్రబాబు గారు చెప్పారంటే చేతల్లో చేసి చూపిస్తారు. ప్రజలు కాస్త ఓపిక పట్టాలి. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయి. ఒక ఇండస్ట్రీ తీసుకురావాలంటే అంత ఆషామాషీ కాదు. 2019 తర్వాత చంద్రబాబు గారు అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఏపీ నిలిచేది. పోలవరం పూర్తయ్యేది. రాష్ట్రాన్న చంద్రబాబు గారు నిలబెడతారు. రాష్ట్రమంతటా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా కుప్పం నియోజకవర్గంలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు, సోలార్ ప్యానల్స్ ఏర్పాటు సహా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఇక్కడ నీటి సమస్య తీర్చేందుకు వీలైనంత త్వరగా హంద్రీనీవా పూర్తిచేసి అందరికీ నీరు అందిస్తారు.

గత ప్రభుత్వం ఐదేళ్లలో ఏం చేసిందో ప్రజలు,పారిశ్రామివేత్తలకు తెలుసు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయిపై ఉక్కుపాదం మోపారు. డ్వాక్రాతో మహిళల జీవితాల్లో వెలుగులుఇక్కడికి వచ్చిన మహిళలందరికీ ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు. మహిళలు ఒకసారి చెబితే చాలు చక్కగా వింటారు. మహిళల్లో నాయకత్వ లక్షణాలు ఉండబట్టే కుటుంబాన్ని తీర్చిదిద్దుతున్నారు. మహిళల కోసం సీఎం చంద్రబాబు గారు అనేక పథకాలు అమలు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో మగవారిని మించి విజయాలు సాధించాలని చంద్రబాబు గారు కోరుకుంటూ ఉంటారు. మహిళలు డబ్బు కోసం ఇబ్బంది పడకూడదని, వారు ఆర్థికంగా బలంగా ఉండాలనే ఉద్దేశంతోనే డ్వాక్రా సంఘాలు స్థాపించారు. ఒకప్పుడు వందా , రెండు వందల కోసం ఇతరులపై ఆధారపడిన స్త్రీలు నేడు బ్యాంకు లావాదేవీలు స్వయంగా చూసుకునే స్థాయికి చేరారంటే అది చంద్రబాబు గారు తీసుకొచ్చిన డ్వాక్రాతోనే సాధ్య మైంది. మగవాళ్లతో సమానంగా ఉద్యోగాలు చేస్తూనే ఇంటి బాధ్యత లు విజయవంతంగా నిర్వర్తిస్తున్నారు. పిల్లల చదువులు చూసుకుంటున్నారు. వ్యాపారంలోకి రాకముందు నేను ఇంటి నుంచి బయటకు రావాలంటేనే సిగ్గుపడేదాన్ని. వచ్చాక నేను ఏమైనా చేయగలను అనే ధైర్యం బిజినెస్ లోకి అడుగుపెట్టాకే వచ్చింది. మీ గౌరవం కోసం మీరు పనిచేయండి. మహిళలు తమ సంపాదనను ముందుగా వారి అవసరాలకు వినియోగించుకోవాలని నారా భువనేశ్వరి అన్నారు.

## 2047 నాటికి మురికి వాడల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

2047 నాటికి మన రాష్ట్రం మురికివాడల రహితంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ అన్నారు. స్వర్ణాంధ్ర 2047పై నేషనల్ కాన్ఫరెన్స్ లో భాగంగా ఒక రోజు వర్క్ షాపును స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ విజన్ 2047 లో పది సూత్రాల అమలు తో మన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలపాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. 2047 నాటికి దేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటుందని, ఆ సమయానికి మన రాష్ట్రాన్ని సమగ్రమైన, సమతుల్యమైన అభివృద్ధికి నమూనాగా రూపొందిస్తామన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని సీఎం చంద్రబాబు విజన్ 2047 ను రూపొందించారని పేర్కొన్నారు. విజన్ 2047 లో కీలక అంశంగా అమరావతి కూడా ఉందన్నారు. అమరావతి ని కేవలం మౌళిక వసతుల ప్రాజెక్ట్ మాత్రమే కాకుండా నాణ్యమైన జీవన ప్రమాణాలు కలిగి ఉండేలా డిజైన్ చేశామని చెప్పారు. పట్టణాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో అర్బన్ డెవలప్మెంట్ కు నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతో రాష్ట్రంలో పట్టణాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఆర్థిక వనరుల వినియోగం ద్వారా పట్టణాల అభివృద్ధికి ప్లానర్ లు,ఆర్కిటెక్ట్ లు తమ వంతు సహకారం అందించాలని కోరారు. 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ వ్యూహాత్మక పెట్టుబడులు, సహకారం ద్వారా స్థిరమైన పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల వృద్ధి, ఆర్థిక స్థితిస్థాపకతపై ప్రాధాన్యత ఉంటుందన్నారు. భారత దేశంలోనే ఏపీని ఒక ప్రముఖ రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి ఒక రోడ్ మ్యాప్ ను రూపొందిస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి పనికి ఒక ప్రణాళిక అవసరమని, ఒక్క రోజులో అద్భుతాలు జరగవని, మన రాష్ట్రాన్ని దేశంలోనే ప్రత్యేక గుర్తింపు రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి పక్కా ప్రణాళిక అవసరమని, ఆ దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. నిత్య కృషి ఉత్తమ ఫలితాలను ఇస్తుందని తెలిపారు. మన దేశంలో ప్లానింగ్ సిటీలు లేవన్నారు. ఇప్పటికీ వరదల సమయంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటున్నామని, కాని అమరావతిని ఒక ప్లానింగ్ సిటీగా రూపొందిస్తున్నామన్నారు. క్లీన్, గ్రీన్ సిటీగా అమరావతి నిలవనుందన్నారు. అనంతరం నిపుణులు నీతి అయోగ్, ఆర్థిక సలహా, ప్రజా విధానం, పట్టణ పాలన మరియు పట్టణ ప్రణాళిక తదితర అంశాలపై తమ విలువైన సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో టీసీపీవో చీఫ్ ప్లానర్ ఎన్. ధీరేన్, డాక్టర్ అమోఘ్ కుమార్ గుప్తా, డాక్టర్ రమేష్ శ్రీకొండ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ మీవాళ్ల తీరే అంత?

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఆలయాలపై జరుగుతున్న దాడుల గురించి ప్రశ్నించారు. 'దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి? ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది? ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు? కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా?'అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఆలయాలపై దాడులు చేసేదీ వీళ్లే, అబద్ధాలను ప్రచారం చేసేదీ వీళ్లే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వీరికి హిందూ ధర్మంపైన, ఆలయాల పరిరక్షణపైనా మాట్లాడే హక్కు ఉందా? హిందూ ధర్మంపైన, ఆలయాల పరిరక్షణపైనా మాట్లాడే హక్కు ఉందా? అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు.

'దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి? ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది? ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు?'అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రశ్నించారు. 'కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా? అటవీ ప్రాంతంలో ఉన్న కాశినాయన క్షేత్రంలో నిర్మాణాల నిలిపివేత, వాటి తొలగింపుపై ఆగస్టు7, 2023న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చినా, ఆ క్షేత్ర పరిరక్షణకు మా ప్రభుత్వం నడుంబిగించిన మాట వాస్తవం కాదా?'అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ నిలదీశారు.

అదే నెల 18 ఆగస్టు 2023న నాటి కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌కి ముఖ్యమంత్రి హోదాలో నేనే స్వయంగా లేఖరాసి కాశినాయన క్షేత్రం ఉన్న 12.98 హెక్టార్ల భూమిని అటవీశాఖ నుంచి మినహాయించాలని, ఆ క్షేత్రానికి రిజర్వ్ చేయాలని, దీనికోసం ఎలాంటి పరిహారం కోరినా, ఎలాంటి ఆంక్షలను విధించినా తు.చ.తప్పక పాటిస్తామని లేఖలో చాలా స్పష్టంగా చెప్పాం. మా ప్రయత్నాలతో కేంద్రం తన చర్యలను నిలుపుదల చేసింది. మా ఐదేళ్ల పాలనలో కాశినాయన క్షేత్రానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఒక్క చర్యకూడా తీసుకోలేదు. ఆలయాలపట్ల, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణపట్ల మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనం ఇది'అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

### వీళ్ల తీరే అంత?

'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల నుంచే ఇదే కాశినాయన క్షేత్రంలో ఏం జరిగిందో రాష్ట్రం అంతా చూస్తోంది. ఒక ప్రసిద్ధ క్షేత్రంపై బుల్డోజర్లు నడిపి కిరాతకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, కలెక్టర్ ఆదేశాలతో, ఆర్డీఓ పర్యవేక్షణలో కూల్చివేస్తూ వచ్చారు'అని వైఎస్ జగన్ మండపడ్డారు. 'చంద్రబాబు ఆదేశాలమేరకు, డిప్యూటీ సీఎం పర్యవేక్షణలో ఉన్న తన పర్యావరణ, అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన కూల్చివేత ఉత్తర్వులతో హిందూ ధర్మంపైన, ఆధ్యాత్మిక క్షేత్రాలపైన అధికార అహంకారంతో దాడిచేశారు. ఇవిగో ఆధారాలు, ఏమిటీ మీ సమాధానం? తామే ఉత్తర్వులిచ్చి, తమ చేతులతోనే కాశినాయన క్షేత్రాన్ని కూల్చేసి, వాతలు పెట్టి, వెన్నపూసిన మాదిరిగా ఇప్పుడు మాటలు చెప్తున్నారు. వీళ్ల తీరే అంత?'అంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

### ఆలయాల పరిరక్షణపైనా మాట్లాడే హక్కు ఉందా?

'రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాకే వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను దిగజారుస్తూ జరిగిన తిరుమల లడ్డూ దుష్ప్రచార వ్యవహారమైనా, టీటీడీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తొక్కిసలాటలో భక్తులు మరణించిన ఘటన విషయంలోనైనా, ఇప్పుడు కాశినాయన క్షేత్రంలో గుడి కూల్చివేతలైనా.. ఇలా ఏదైనా అంతే'అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు.<

'ఆలయాలపై వివిధ రూపాల్లో దాడులు చేసేదీ వీళ్లే, అబద్ధాలను ప్రచారం చేసేదీ వీళ్లే, మళ్లీ ధర్మ పరిరక్షకులుగా తమనుతాము చిత్రీకరించుకునేది వీళ్లే. ఒకరు ఆదేశిస్తారు, మరొకరు పర్యవేక్షిస్తారు. సనాతన వాదిగా చెప్పుకుంటూ కాశీనాయన క్షేత్రంలో కూటమి ప్రభుత్వం చేసిన దారుణాలకు బాధ్యత వహించాల్సిన, అటవీశాఖను చూస్తున్న డిప్యూటీ సీఎం, తన శాఖ పరిధిలోనే జరిగిన ఈ కూల్చివేతలపై ఇప్పటివరకూ ఒక్క మాటకూడా మాట్లాడలేదు. ఇలాంటి వీరికి హిందూ ధర్మంపైన, ఆలయాల పరిరక్షణపైనా మాట్లాడే హక్కు ఉందా?'అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైఎస్ జగన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## రాష్ట్రంలో పారదర్శక విధానాలకు పాతర

**-కారుచౌకగా "లులూ"కు అత్యంత ఖరీదైన భూమి**
**-రూ.2000 కోట్ల భూమిని 99 ఏళ్ళకు ఎలా లీజుకు ఇస్తారు?**
**-ప్రశ్నించిన శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ**

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం:

విశాఖపట్నం బీచ్‌కు సమీపంలో దాదాపు రూ.2000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా లలూ మాల్‌కు దారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తోందని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ప్రైవేటు సంస్థలకు లీజుకు ఇచ్చే సందర్భంలో పాటించాల్సిన నిబంధనలకు పాతర వేస్తూ, ఏకంగా 99 ఏళ్ళకు లీజుకు ఇచ్చేందుకు సిద్దపడటం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా ఏకంగా రూ.170 కోట్ల విలువైన రాయితీలను కూడా సదరు సంస్థకు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం తెగబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.


ఇంకా ఆయన ఏమన్నారంటే...

రాష్ట్రప్రభుత్వం విశాఖపట్నంలోని అత్యంత విలువైన సుమారు పదమూడు ఎకరాల భూమిని లులూ మాల్ కు ఇవ్వాలని నిర్ణయించింది. ఆ సంస్థకు ఏడాదికి ఎకరానికి రూ.50 లక్షలకు లీజుకు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ భూమిలో లులూ సంస్థ సినిమా హాళ్లు, రెస్టారెంట్లు, కన్వెన్షన్ సెంటర్, ఇతర వాణిజ్య సముదాయాలను నిర్మిస్తుంది. వాణిజ్య సముదాయాల నిర్మాణాలకు బీచ్ పక్కన ఉన్న భూమి ఎకరా వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తిని ఒక ప్రైవేటు సంస్థకు ఎలా దారాదత్తం చేస్తారో చెప్పాలి. దీనివల్ల ప్రభుత్వానికి ఎంత వస్తుందీ అని చూస్తూ నామమాత్రంగానే ఆదాయం లభిస్తుంది. ఇదేనా చంద్రబాబు చెబుతున్న సంపదసృష్టి. ప్రభుత్వం వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తిని దీర్ఘకాలానికి ఎటువంటి పాదర్శక విధానాలను అవలంభించకుండా కట్టబెట్టడం సమంజసమా? ప్రభుత్వానికి తన వద్ద ఉన్న భూమి నుంచి ఆదాయాన్ని పొందాలంటే, దానికి నిర్ధిష్టమైన విధానాన్ని అలంభించాలి. గతంలో తమకు లులూతో ఉన్న సంబంధాలతో నామమాత్రపు రేట్లకే లీజుకు ఇవ్వడం వెనుక మతలబు ఏమిటీ? సినిమాహాళ్ళు, రెస్టారెంట్లు కట్టాలి అనుకుంటే ఎక్కడైనా నిర్మించవచ్చు. అహ్లాదం, ఆనందం కోసం ప్రజలు కాస్త దూరమైనా వెడతారు. లేదా ఏదైనా ఒక కొత్త ప్రాజెక్ట్ తీసుకువస్తున్నారంటే దానిపైనా ఆలోచించవచ్చు. వాణిజ్య సముదాయాల కోసం వేల కోట్ల రూపాయల విలువైన భూములను ఎలా కేటాయిస్తారు? స్టాంప్ డ్యూటీ, మిగిలిన ఇతర పన్నులు దాదాపు రూ.170 కోట్ల వరకు మినహాయింపులు కల్పిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో రాయితీలు ఇచ్చే బదులు ఆ సొమ్ముతో ప్రభుత్వమే వాణిజ్య సముదాయాలను నిర్మించుకోవచ్చు. ప్రభుత్వ నిర్ణయాన్ని వైయస్ఆర్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ భూమి ద్వారా ఆదాయం పొందాలని భావిస్తే, పబ్లిక్ డొమైన్‌లో పెట్టి, వివిధ సంస్థలను ఆహ్వానించాలి. లేకపోతే దీనిలో లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయని అనుమానించాల్సి వస్తుంది. ఈరోజు రాష్ట్రంలో జరిగిన స్థానిక ఉప ఎన్నికల్లో మరోసారి కూటమి ప్రభుత్వం అరాచకానికి పాల్పడింది. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం అప్రజాస్వామిక విధానాలకు పాల్పడాల్సిన అవసరం ఉందా? సాధారణంగా ప్రజాస్వామిక విధానాలకు అనుగుణంగా, చట్టప్రకారం ఎన్నికలు జరుగుతుంటాయి. ప్రజాతీర్పునకు అనుగుణంగా పదవులు దక్కుతుంటాయి. కానీ కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలు, దుర్మార్గాలు, బెదిరింపులతో స్థానిక ఉప ఎన్నికల్లో పదవులను చేజిక్కించుకునేందుకు ప్రయత్నించడం దారుణం. రాష్ట్రంలో శాంతిభద్రతలను కూడా ఫణంగా పెట్టి, ఉప ఎన్నికల్లో పదవులను పొందేందుకు ప్రయత్నించడం హేయం. పోలీస్ యంత్రాంగాన్ని ఉపయోగించుకుని ఇటువంటి దౌర్జన్యాలకు ప్రభుత్వమే ప్రయత్నించడం ఎటువంటి సంకేతాలను ఇస్తున్నట్లు? వ్యవస్థలను కుప్పకూల్చి మరో బీహార్‌గా ఈ రాష్ట్రాన్ని మార్చేందుకు కుట్ర చేస్తున్నారు. దీనిని వైయస్ఆర్‌సీపీ పూర్తిగా ఖండిస్తోంది. ఎన్నికలకు వెడుతున్న వారిని అడ్డుకోవడం, వారిపై దౌర్జన్యం చేయడం, వాయిదాలు వేయడం, పోలీసులను ప్రేక్షకపాత్రకే పరిమితం చేయడం ఎటువంటి ప్రజాస్వామిక విధానం? అని బొత్స సత్యనారాయణ మెత్తారు.

## పలాస బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాభూమి పలాస:

పలాస జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా మహమ్మద్ ఫయాజ్ ఉపాధ్యక్షులు కామేశ్వరరావు కార్యదర్శి కాళిదాసు జాయింట్ సెక్రెటరీ అనిల్ రాజ్ కోశాధికారి రవికుమార్ లైబ్రేరియన్



రాజకుమారులను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు విశ్వేశ్వరరావు రాజారత్నం నారాయణ వెంకట్రావు తదితరులు ఉన్నారు

# నేడు తునిలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి తుని




నిరుపేదల కంటి సంబందిత వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు జరిపించాలని ఎమ్మెల్యే యనమల దివ్య పిలుపు నకు కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఆర్కే కుమార్ స్పందించారు.ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఆదేశాలకు అనుగుణంగా ఈనెల 28వ తేదీన తుని పట్టణంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహణకు ముందుకు వచ్చారూ డాక్టర్ కుమార్.రేపు ఉదయం 9 గంటలకు అతిథి ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే యనమల దివ్య ప్రారంభిస్తారు.ఈనేపధ్యంలో తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్ నుఆవిష్కరించిన యనమల దివ్య ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో డాక్టర్ కుమార్, సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ,గంట్ల చిన్నారావు, పూడి సత్యవేణి తదితరులు పాల్గొన్నారు

# మహిళపై దాడి

ప్రజాభూమి, పులివెందుల



మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెళ్ళ ఎస్సీ కాలనీకి చెందిన గంగులయ్య, అంకాలమ్మ దంపతుల పై రమేష్, అతని భార్య దాడి చేశారని అంకాలమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న రమేషు మరో ఇద్దరు వ్యక్తులు తమపై పోలీసులకు ఫిర్యాదు చేస్తావా ? నీ అంత చూస్తామంటూ బెదిరించినట్లు సమాచారం. అంకాలమ్మ ఆరోగ్యం సరిగా లేకపోవడంతో పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భాష్యం స్కూల్ నందు జాయ్ ఆఫ్ లెర్నింగ్ కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణంలోని భాష్యం పాఠశాలలో గురువారం ప్రకాశం జోన్ జెడ్ ఈవో. శ్రీకృష్ణ గణేష్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ కె.వి . నాగరాజు అధ్యక్షతన జాయ్ ఆఫ్ లెర్నింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు విద్యా అంశాలను బోధనోపకరణాలతో వివరించారు. పలువురు విద్యార్థినీలు ప్రదర్శించిన 'భువన విజయం' నాటకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు తల్లిదండ్రుల చేతుల మీదుగా బహుమతులు అంద చేశారు.పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న వివిధ కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానోఉపయోగపడుతున్నాయని పలువురు తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, లిటిల్ చాంప్స్ ఇంచార్జి హేమసుధ పాల్గొన్నారు.

# తిరుపతి రూరల్ ఎంపీపీగా మూలం చంద్రమోహన్ రెడ్డి..!

## - ఎంపీపీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ..





ప్రజాభూమి, చంద్రగిరి:

తిరుపతి రూరల్ఎంపీపీగా ఉన్న వైఎస్ఆర్ సీపీఅభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎంపీపీ పదవికిరాజీనామా చేసి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడంతో ఖాళీ అయిన ఎంపీపీ స్థానానికికూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయడంతో తిరుపతి రూరల్ ఎంపీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన మూలం చంద్రమోహన్ రెడ్డి ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. మండలంలో మొత్తం 37 మంది ఎంపీటీసీ సభ్యులు వుండగా అందులో 34 మంది హాజరు కావడంతో ఎన్నికనిర్వహణకుఅధికారులుచర్యలుతీసుకున్నారు. తిరుపతి రూరల్ మండలం నుంచి ఎంపీపీగా ఒకే వ్యక్తి 'బి' ఫాం అందించడంతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ఎంపీటీసీలు. ప్రత్యేక సమావేశానికి హాజరైన 34మంది ఎంపీటీసీల్లో 33 మంది ఎంపీటీసీల ఆమోదం తెలపడంతో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి మూలం చంద్రమోహన్ రెడ్డిని ఎంపీపీగా ప్రకటించిన ఎన్నికల అధికారి. ఎంపీటీసీల ఆమోదంతో ఎంపీపీగా ఎన్నికైన మూలం చంద్రమోహన్ రెడ్డికి డిక్లరేషన్ అందించి, అక్కడికక్కడే ప్రమాణ స్వీకారం చేయించిన ఎన్నికల అధికారి.ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడంతో జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి... మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించిన ఎంపీటీసీలు.మోహిత్ రెడ్డి నాయకత్వంలో తిరుపతి రూరల్ ఎంపీపీ అభ్యర్థిని గెలిపించుకోవడంతో సంబరాలు చేసుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు .టపాకాయలు పేల్చి, రంగులు చల్లుకుంటూ మోహిత్ రెడ్డిని ఊరేగించుకుంటూ తమ ఆనందోత్సాహాలను పంచుకున్న పార్టీ శ్రేణులు.హైకోర్టు ఆదేశాలతో పోలీసుల భారీ భద్రత నడుమ విజయవంతంగా పూర్తి చేసిన తిరుపతి రూరల్ ఎంపీపీ ఎన్నిక.హైకోర్టు ఆదేశాలతో వైఎస్ఆర్ సీపీ ఎంపీటీసీలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన పోలీసులు, ఎంపిపి ఎన్నిక ప్రారంభం నుంచి ముగిసేంత వరకు భారీ భద్రత కల్పించిన తిరుపతి పోలీసులు. ం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో జరిగిన హిసాత్మక సంఘటనలు దృష్టిలో ఉంచుకుని ముందుగానే హైకోర్టును ఆశ్రయించిన వైఎస్ఆర్ సీపీ నేతలు.తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరాచారి పర్యవేక్షణలో భారీ భద్రతను ఏర్పాటు చేసి ఎన్నికలను పూర్తి చేసిన పోలీసులు. వైఎస్ఆర్ సీపీ ఎంపీపీ అభ్యర్థి విజయోత్సాహంలో పాలు పంచుకున్న చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి.ఎంపీడీవో కార్యాలయం నుంచి తుమ్మలగుంటకు చేరుకుని చెవిరెడ్డిని కలసి నూతన ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీలు వి.మాదవరెడ్డి, వి.యశోదలతో పాటు ఎంపీటీసీలు.నిజాయతీగా నిలబడి పార్టీ సూచించిన వ్యక్తిని ఎంపీపీగా గెలిపించిన ప్రతి ఒక్క ఎంపీటీసీనిఅభినందించిన చెవిరెడ్డి.చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ పటిష్టతకు పనిచేస్తామని, ఎంపీపీ విజయం తమ బాధ్యతగా తీసుకున్నట్టు స్పష్టం చేసిన ఎంపీటీసీలు.

# మజ్జిగ, చల్లటి మంచినీళ్ల చలివేంద్రం ప్రారంభించిన జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, జగ్గంపేట గ్రామపంచాయతీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మజ్జిగ, చల్లని మంచినీళ్ల చలివేంద్రం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ప్రారంభించారు. విద్యార్థులకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వేసవికాలం రావడం ఎండ తీవ్రత పెరగడంతో ప్రతి ఒక్కరికి మజ్జిగ మంచినీళ్లు అందజేయాలని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చలివేంద్ర ఏర్పాటు చేయడం దీనికి జగ్గంపేట గ్రామపంచాయతీ సహాయ సహకారాల అందించడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఈనెల 29వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగ్గంపేట సెంటర్ టిడిపి జెండా స్థూపం నిర్మాణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ శివ, ఎంపీడీవో చంద్రశేఖర్, ఈఓఆర్డి భాస్కరరావు, బచ్చల సుధీర్, వేములకొండ జోగారావు, బదిరెడ్డి బాబి, కోడూరి సత్యనారాయణ, సందక శంకర్, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లిపితాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి

**డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్**
**శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి**
**ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని, మౌలిక వసతుల కల్పన విషయంలో చురుగ్గా వ్యవహరించాలని అధికారులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో చేపడుతున్న రహదారి పనులు, ఉపాధి హామీ కార్యక్రమాల అమలుపై పురోగతి నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని గ్రామాలు, పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీల్లో తాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ వేసవి సమయంలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయాలు ఉండకూడదని, సమ్మర్ స్టోరేజి ట్యాంక్స్ దగ్గర తనిఖీలు చేయాలని సూచించారు. పిఠాపురం నియోజక వర్గంలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పాడా) డైరెక్టర్ గురువారం పర్యటించి అభివృద్ధి పనులపై సమీక్షించారు. తమ పర్యటన వివరాలను ఉప ముఖ్యమంత్రికి తెలియచేశారు. ఈ సందర్భంగా కొణిదెల పవన్ కళ్యాణ్ పలు అంశాలను సమీక్షించి దిశానిర్దేశం చేశారు. "నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నాము. వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మేలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. ప్రతి వారం ఈ పనులపై సమీక్ష చేపడతాను. అధికారులు క్షేత్ర స్థాయి పురోగతిని నిశితంగా పరిశీలించాలి. పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయబోతున్నాము. నా కార్యాలయ దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ పని చేస్తోంది. విద్యుత్ అంతరాయ సమస్య ఉందని తెలియగానే టిడ్కో గృహాల దగ్గర రూ.3 కోట్లతో 5 ఎం.వి.ఎ సామర్థ్యంతో కొత్త సబ్ స్టేషన్ పనులు చేపట్టాము. ఈ సందర్భంగా నియోజకవర్గంలో శాంతిభద్రతల అంశంపై అధికారులతో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చర్చించారు. పిఠాపురం నియోజక వర్గ పరిధిలో పోలీసింగ్ వ్యవహారంపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఉటంకిస్తూ, నాలుగు పోలీస్ స్టేషన్లలో ఉన్న పరిస్థితిపై ఇంటెలిజెన్స్ నివేదిక తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవినీతికి పాల్పడుతున్న పోలీసు అధికారుల మూలంగా శాఖ చులకన అవుతోందన్నారు. ప్రజలను ఇబ్బందిపెట్టే నేరస్తులనే కాదు, వారికి అండగా ఉండే నాయకులను, పోలీసులను కూడా ఉపేక్షించకూడదన్నారు. తన దృష్టికి వచ్చిన కొన్ని అంశాలను వివరించి వాటిని సత్వరమే జిల్లా పోలీసు అధికారులకు తెలియచేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతల అంశంపై సంబంధిత విభాగం ఉన్నతాధికారులు, రాష్ట్ర డీజీపీ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

# తాళ్లూరు లిఫ్ట్ కోసం చంద్రబాబుకి వినతిపత్రం అందించిన జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి గండేపల్లి .



పోలవరం ప్రాజెక్టు పనులపై సమీక్షా సమావేశం నిర్వహించేందుకు పోలవరం విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి పుష్కర ఎత్తిపోతల పథకం అంతర్భాగం గండేపల్లి మండలం తాళ్లూరు లిఫ్ట్ పిఎస్ సి పైప్ లైన్లు పూర్తిగా పాడైపోవడంతో వాటి స్థానంలో ఎమ్మెస్(ఐరన్ పైపులు) పైప్ లైన్ శాంక్షన్ చేయమని జ్యోతుల నెహ్రూ వినతిపత్రం చంద్రబాబుకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో పుష్కర ఎత్తిపోతల పథకంలో పోలవరం కాలువ 45 కిలోమీటర్ల నుండి 195 కిలోమీటర్ వద్ద గల తాళ్లూరు లిఫ్ట్ సంబంధించిన పి ఎస్ సి (సిమెంట్) పైప్ లైను పూర్తిగా పాడైపోవడం వల్ల గత సీజన్ లో 31వేల ఎకరాలకు సాగునీరు అందక రైతుల పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారు. ఈ లిఫ్టు యొక్క పైప్ లైన్ కు ఎమ్మెస్(ఐరన్ పైపు) పైప్ లైన్ వేయుటకు ఇరిగేషన్ అధికారులు 52 కోట్లు రూపాయలు అంచన వేసినారు. ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో జగ్గంపేట వచ్చినప్పుడు పుష్కర రైతులు, నేను ఈ స్కీము రిపేర్ చేసి రైతులను ఆదుకోవాలని కోరగా చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెస్ పైప్ లైన్లు వేసి పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తానని హామీ ఇచ్చారని కావున 52 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించి రైతులను ఆదుకోవాలని వినతిపత్రం తో పాటు ఎస్టిమేట్ కాఫీ అందించామని ముఖ్యమంత్రి చంద్రబాబు కి, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సాయి ప్రసాద్ కి, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి వినతి పత్రం అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.

# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ సేవలును ప్రశంసించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజా భూమి జగ్గంపేట



పోలవరం నిర్వాసితుల సమస్యలను వింటున్న చంద్రబాబుకు పోలవరం నిర్వాసితుల్లో ఒకరు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో గోదావరి వరదల కారణంగా పోలవరం నిర్వాసితులందరూ చాలా ఇబ్బందులకు గురి అయ్యామని తాగడానికి మంచి నీళ్ళు, తినడానికి తిండి లేక అనేక అవస్థలు పడుతున్న తరుణంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆకాశంలో హెలికాప్టర్లో తిరిగి చేతులు ఊపి వెళ్ళిపోతే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మమ్మల్ని అందరినీ ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం పార్టీ ఆదుకొందని మీ పక్కనే కూర్చున్న జ్యోతుల నెహ్రూ ఆయన ఫౌండేషన్ ద్వారా మాకు నిత్యవసర వస్తువులు మంచినీళ్ళు, ఆహార పొట్లాలు అందించారని తెలియజేయగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ అప్పుడు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చేసిన సేవా కార్యక్రమాలను చూసి అనేకమంది ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయాలు అందించారని ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు.

# ప్రకృతి వ్యవసాయం పై సమావేశం

ప్రజాభూమి గండేపల్లి



ప్రకృతి వ్యవసాయం చేయు రైతులకు 2025-26 ఖరీఫ్ ప్రణాళిక చేయుటకు మండల స్థాయి వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశ మండల పరిషత్ కార్యాలయం లో మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మనం రసాయన వ్యవసాయం వల్ల పెద్ద ప్రమాదంలో ఉన్నామన్నారు. ఈ ప్రమాదం ఒక్క రైతే అనుభవించడు, ఆ రసాయన వ్యవసాయం వల్ల ప్రతి ఒక్కరికి ప్రమాదమే అందువల్ల మనమందరం ప్రతి ఒక్క శాఖ ఈ ప్రకృతి వ్యవసాయంను ప్రతి రైతు చేసేటట్లు చూడవలసిన బాధ్యత మనదేనన్నారు.మన గ్రామ స్థాయిలో జరిగే కేవిపి ప్రక్రియకు సహకరించాలి. స్వయం సహాయక సంఘలలో ఉన్న సభ్యులు మరియు సంఘంలో లేని రైతులకు ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ ప్రణాళికలు 2025 - 26 చేస్తున్నాం కనుక ప్రతి రైతు ప్రతి సభ్యులు ఖరీఫ్ ప్రణాళికలు మరియు 365 రోజులు పంటలు ఉండేటట్లు అలాగే అందరి రైతులు పిఎండిఎస్ వేసే విధంగా అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రక్రుతి వ్యవసాయ సిబ్బంది కె మహేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ వై గణేష్,మాస్టర్ ట్రైనర్ భాస్కరరావు,రమ్య, వ్యవసాయ, ఉద్యాన సహాయకులు,ఐసీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య పూర్వ విద్యార్థి సంపూర్ణ భారతదేశ పాదయాత్ర

ప్రజా భూమి గండేపల్లి.





గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల యందు 2019-2023 విద్యా సంవత్సరం లో పెట్రోలియం టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగంలో విద్యనభ్యసించిన విద్యార్థి తిలోత్తమన్ ఎస్ సంపూర్ణ భారతదేశ యాత్ర తలపెట్టి ఇప్పటివరకు 27 రాష్ట్రాలు,5 కేంద్ర పాలిత ప్రాంతాలు చుట్టి వచ్చినట్లు తెలిపారు. ఆదిత్య విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన తిలోత్తమన్ ఆదిత్య ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి ని కలుసుకుని తాను భారత దేశ యాత్ర (కాలినడకన,బై లిఫ్ట్ ) చేస్తున్న సంగతి వివరించారు.ఈ సందర్భంగా డా సతీష్ రెడ్డి తిలోత్తమన్ ను అభినందించారు. యాత్ర విజయవంతం అవ్వాలని తను అనుకున్న లక్ష్యం నెరవేరాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా నల్లమిల్లి శేషారెడ్డి గౌరవ పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఇది పూర్తిగా నగదు రహిత ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పాదయాత్ర లేదా ఎవరైనా రహదారి వెంట వాహనదారుల సహకారంతో లిఫ్ట్ అడిగి ప్రయాణించడం జరిగింది అని ఆయా ప్రాంతాల్లో గల గుడి,వసతి,సత్రం,అన్నదాన కేంద్రాల్లో ఆహారం స్వీకరించి ప్రయాణం కొనసాగిస్తున్నట్లు వివరించారు. పాండిచ్చేరి,తమిళనాడు పూర్తి చేసి కుంభకోణంలో యాత్ర ఏప్రిల్ నెలాఖరున పూర్తి చేస్తానని తెలిపారు.

# కళ్ళకు నల్ల రిబ్బన్‌కట్టుకొని నిరసన తెలిపిన పంచాయతీ కార్మికులు..!

ప్రజా భూమి ,చంద్రగిరి:



నియోజకవర్గ పరిధిలోనితిరుపతి రూరల్ గాంధీపురం పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలల జీతాలనుచెల్లించలేదని తక్షణమే జీతాలు చెల్లించాలని, ఈఎస్ఐ పీఎఫ్ 13 నెలల నుంచి చెల్లించాలని, రాజకీయ వేదికలు మానుకోవాలని, తీసేసిన కార్మికులను పనిలో పెట్టుకోవాలని కోరుతూ గ్రామపంచాయతీఎదుట వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుంచి పంచాయతీ కార్మికుల విధులు బహిష్కరించి, సమ్మె నిర్వహించడం జరుగుతున్నది. సమ్మెలో భాగంగా కళ్ళకునల్లరిబ్బన్ లు కట్టుకొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది.వీరికి మద్దతుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం జిల్లా కార్యదర్శి జయచంద్ర, మునిరాజు తదితరులు పాల్గొని మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు .పంచాయితీలో 37 మంది కార్మికుల పనిచేస్తుంటే 33 మందికి జీతాలు పెడతానని అక్కడ ఉన్న ఈవో చెప్పడం జరుగుతున్నది. సర్పంచ్ కు పంచాయతీ కార్యదర్శికి మధ్యపొత్తు కుదరకపోవడంతో కార్మికులను బలి చేసే పద్ధతి కొనసాగుతున్నది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులను రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారు.గత 12 సంవత్సరాల నుంచి 37 మందిగ్రామపంచాయతీలో వర్కర్లుగా పనిచేస్తున్నారు. అందులో 33 మంది వర్కర్లకు మాత్రమే జీతాలు పెడతామని పంచాయతీ కార్యదర్శి చెప్పడం హాస్యాస్పందంగా ఉంది.

గత నెలలో వచ్చిన పంచాయతీ కార్యదర్శి ఎటువంటి ఆధారాలు లేకుండా నలుగురు కార్మికులను తొలగించే ప్రయత్నం చేస్తున్నరని తెలిసింది. అక్కడున్న కూటమి నాయకుల మాటల విని కార్మికులను తీసివేయడం దుర్మార్గమైన విషయం. కాబట్టి తక్షణమే పంచాయితీ కార్మికులకు మూడు నెలల జీతాలు 37 మందికి చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో ఆందోళనలో ఉధృతం చేస్తామనితెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మిక సంఘం ఉద్యోగులు సంఘం కార్యదర్శి రాము , పంచాయతీ కార్మికులు వెంగమ్మ ,రంగమ్మ ,చంద్ర రెడ్డి, భాస్కర్ ,వాసు, విమల ,ఝాన్సీ ,ధనమ్మ, జయలక్ష్మి ,సూర్య ,యశోద, రఘు, మల్లికార్జున, సుబ్రహ్మణ్యం పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీ స్వాగతం

ప్రజాభూమి, జీలుగుమిల్లి

పోలవరం ప్రాజెక్ట్ సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనలు భాగంగా పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమనుగు రవి పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాల కోసం బారులు తీరిన లబ్ధిదారులు

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం జరుగుతున్న బిసి, ఓబిసి రుణాల మంజూరుకు వచ్చిన అభ్యర్థులతో కొలహలంగా మారింది. మండలంలోని తడికలపూడి రంగాపురం బ్యాంకు పరిధిలో గ్రామాలలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బ్యాంకు మరియు మండల పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిగాయి. స్కూటీని పూర్తయిన తర్వాత నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయబడతాయని ఎంపీడీవో సరళ కుమారి తెలిపారు

## రేఖపల్లిలో ఎన్ఆర్ఈజిఎస్ సామాజిక తనిఖీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సామాజిక తనిఖీలో భాగంగా వి ఆర్ పురం మండలంలోనీ రేఖపల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో గురువారం అధికారులు సామాజిక తనిఖీ నిర్వహించారు. ముఖ్యంగా జరిగిన ఈ సామాజిక తనిఖీలో 2023- 24 ఈ ఆర్థిక సంవత్సరంలో అయినటువంటి ఖర్చు 101369101/- వేజ రూపంలో 88404368/- మెటీరియల్ రూపంలో 12964733/- ఖర్చు చేయడం జరిగింది. ఈ మొత్తం తనిఖీ చేయగా రికవరీస్ 8460/- ఫైండ్ రూపంలో 8000/- అలాగే రెటిఫికేషన్ రూపంలో 16000 వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు డి వి ఓ సిహెచ్ నిర్మలాదేవి, ప్రొసీడింగ్ ఆఫీసర్ ఎల్ రాంబాబు, అలాగే ఎంపీడీవో ఆంజనేయ ప్రసాద్, అలాగే పిఓపిఆర్డి శ్రీకాంత్ రెడ్డి, క్లస్టర్ ఏపీ డి జి శ్రీకాంత్, ఎంపీపీ కారం లక్ష్మీ, జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, సర్పంచ్ పూనెమ్ సరోజిని, ఎస్ఆర్పి సిహెచ్ రాజు, అలాగే ఏపీవోస్ ఎస్ రాఘవయ్య, బి చిరంజీవి రావు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## కోట మైసమ్మ ఆలయం వద్ద ఉచిత వైద్య శిబిరం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండల కేంద్రం రేఖపల్లి గ్రామంలో కోట మైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణము నందు గురువారం, ఆంధ్ర వనవాసి కళ్యాణ ఆశ్రమ గిరిజన స్వచ్ఛంద సేవా సంస్థ ఉత్తర అమెరికా తెలుగు సంఘం వారి సహకారంతో, డాక్టర్ డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ ఐ వి వి ప్రసాద్ పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతినెల 27, 28, తేదీలలో మండలంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని ఎటువంటి వ్యాధులకు అయినా ఉచితంగా మందులు అందజేస్తామని వారు అన్నారు. అలాగే కిడ్నీ వెన్నుపూస మెదడు కంటి ఆపరేషన్లు వివిధ రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తామని వారు అన్నారు. ఆపరేషన్ల కొరకు పేషెంట్లు 40 మంది ఉన్నట్లయితే వారికి బస్సు సౌకర్యము కూడా ఉచితంగా కల్పించి ఆపరేషన్లు చేయించుతామని ఆయన తెలిపారు. వివరాలకు మండల కోఆర్డినేటర్ ఐ వి వి ప్రసాద్ ను సంప్రదించవలసినదిగా ఆయన కోరారు. సుమారు 200 మంది రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఎన్ నాగేశ్వరరావు, బి రాజారావు, ఆర్ బాలరాజు, మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దృష్టికి నిర్వాసితుల గోడు.

ప్రజాభూమి, వేలేరుపాడు.




పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన చంద్రబాబు నాయుడుకు వేలేరుపాడు, కుక్కునూరు మండలాల నిర్వాసితులు తమ సమస్యలపై వినతి పత్రం అందించారు. పోలవరంలో గురువారం చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా అందజేసిన వినతిపత్రంలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల నిర్వాసితులు 2017లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ సమయంలో ఎటువంటి కాంటూరు పరిధిలో విభజించకుండా, 45 కాంటూరు లెవెల్ ప్రకారం భూ సేకరణ చర్యలు చేపట్టి అవార్డు ప్రకటించి, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అవార్డు ప్రకటించిన భూములు ముంపులో లేవని, ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదని వెల్లడించారు. కుక్కునూరు మండలం దాచారం రెవిన్యూ గ్రామంలో గిరిజన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మించారు కానీ భూమికి భూమి నష్టపరిహారం కింద భూమిని 50 కిలోమీటర్ల దూరంలోని శ్రీధర్ వేలూరు గ్రామంలో ఇవ్వ చూపిన దానికి నిర్వాసితులు అంగీకరించలేదని చెప్పారు. ప్రతి రోజు యాభై కిలోమీటర్ల దూరం వెళ్లి వ్యవసాయం చేయడం తమ శక్తికి మించిన పని అని అన్నారు. కుక్కునూరు మండలంలో దాచారం, వేలేరుపాడు మండలం మేడిపల్లి, గుండ్లపల్లి, రాళ్లపూడి గ్రామాల పరిధిలో భూములు కేటాయించాలని కోరారు. కుక్కునూరు మండలంలోని పోచారం, గిరిజనులకు ఇప్పటికీ భూమికి భూమి నష్టపరిహారం అందలేదని తెలిపారు. వేలేరుపాడు, కుక్కునూరు మండలంలోని సుమారు 200 ఎకరాలు గోదావరి వరద భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరికకే మునిగిపోతాయి, కానీ అట్టి భూములకు గత ప్రభుత్వము అన్యాయం చేసి, నష్టపరిహారం అందకుండా చేసిందని వాపోయారు. అట్టి భూములకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందించారు.

## ఫార్మాలజిస్ట్ నాగ అంజలి కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజభూమి, జీలుగుమిల్లి



మండలంలోని రౌతు గూడెం గ్రామానికి చెందిన నల్లపు నాగాంజలి (20) ఈనెల 24వ తేదీ రాజమండ్రి కిమ్స్ ఆసుపత్రిలో ఆసుపత్రి ఏ జి ఏం దువ్వాడ మాధవరావు దీపక్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన విధితమే! నాగ అంజలి స్థానిక వికాస్ కళాశాలలో ఫార్మా-డి చదువుతూ... ఫార్మాలజిస్టుగా గత తొమ్మిది నెలల నుండి కిమ్స్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో ఆసుపత్రి ఏజీఎం దువ్వాడ మాధవరావు లైంగికంగా వేధించి, ప్రేమించానని బ్లాక్ మెయిల్ చేస్తూ వేధిస్తున్న తరుణంలో నాగ అంజలి ఆస్పత్రిలో ఆత్మహత్యయత్నానికి పాల్పడి ఐసీయూలో చికిత్స పొందుతుంది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బి వెంకటలక్ష్మి, చాత్రాతి ప్రసాద్, కర్రీ బడి నాగరాజు, రాజమండ్రిలో నాగ అంజలిని పరామర్శించి, అంజలి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని బంధువులతో పాటు ఆందోళనలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గుడ్ల రాంబాబు, పులగం సుబ్బారెడ్డి, నల్లమోతుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసి ఉపాధ్యాయుల సమస్యలు



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

ఆదివాసి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆదివాసి టీచర్ అసోసియేషన్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్ళింది. ముఖ్యమంత్రి గురువారం పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన సందర్భంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును%ఖ% కలిసి జీవో నెంబర్ -3 కి ప్రత్యామ్నాయంగా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలని, షెడ్యూల్డ్ ప్రాంత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు, గౌరవ అధ్యక్షుడు తెల్లం రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా రమేష్, ఏలూరు జిల్లా ఆదివాసీ జేఏసీ వైస్ చైర్మన్ కుర్సం దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ డాక్టర్ ఆత్మహత్య కారణమైన దోషిని కఠినంగా శిక్షించాలి- ప్రగతిశీల విద్యార్థి సంఘం.

ప్రజాభూమి,బుట్టాయగూడెం




ట్రైనీ డాక్టర్ ఆత్మహత్యకు కారణమైన దోషిని కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో బుట్టాయగూడెంలో విద్యారోహిణి స్కూల్ నుండి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ రాజమండ్రిలో కిమ్స్ హాస్పిటల్ లో ట్రైనీ డాక్టర్ గా పనిచేస్తున్న అంజలి ఆత్మహత్యాయత్నానికి కారణమైన దోషిని కఠినంగా శిక్షించాలని, భాదిత అంజలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అంజలికి వెంటనే న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు బి. వినోద్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండలం రౌతు గూడెం గ్రామానికి చెందిన నల్లపు దుర్గారావు, అనంతలక్ష్మి దంపతుల కుమార్తె అంజలి రాజమండ్రి వికాస్ ఫార్మసీ ఫార్మా డీ కళాశాలలో ఫైనల్ ఇయర్ మరియు కిమ్స్ హాస్పిటల్ లో ట్రైనింగ్ డాక్టర్ చేస్తున్నట్లు తెలిపారు. అంజలినీ లైంగికంగా వేధింపులకు గురిచేసి ఆత్మహత్య యత్నానికి కారణమైన కిమ్స్ హాస్పిటల్ సూపర్వైజర్ ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దిశ, నిర్భయ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా రోహిణి పాఠశాల ఉపాధ్యాయులు డి. సుబ్రహ్మణ్యం, వై. రాజు, పి డి ఎస్ యు మండల నాయకులు సిహెచ్.దుర్గాప్రసాద్, ఎం. సలోని, ఎస్కే సుహానా, టి. జాహ్నవి, ఎస్. దివ్య, ఎస్. హారిక, ఎస్. దీప్తి,జె. సాయినాథ్, ఎం. సుధీర్, ఎన్. సత్య, ఎన్. హేమంత్, ఎస్.కె షాకీబ్, ఎన్. సంజీవ్, కే సంతోష్, ఎస్కే. జహీర్, పి. క్రాంతి, పి.అభి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## కాపర్ డ్యాం, డయాఫ్రం వాల్ , వైబ్రో కంప్యాక్షన్ ప్రాంతాలను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజా భూమి, జీలుగుమిల్లి / పోలవరం




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు పనుల ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరా శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్, జలవనురుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజ, ఆంధ్రప్రదేశ్ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనువాస్ తో కలిసి పరిశీలించారు కాపర్ డ్యాం, డయాఫ్రం వాల్ , వైబ్రో కంప్యాక్షన్ ప్రాంతాలను పరిశీలించిన తదుపరి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం సమావేశం నిర్వహించి, ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎంతో సమన్వయంతో , త్వరితగతిన పూర్తి చేయడానికి అందరూ సహకరించి పని చేయాలని అధికారులకు సన్న హాలు, సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ,చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు ,జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, కట్ట సింహచలం ఐఏఎస్ , జెసి ధాత్రి రెడ్డి, ఎస్పీ కిషోర్ , అడిషనల్ ఎస్పీ సూర్యచంద్రరావు , జెడ్పీ చైర్మన్ పద్మ , జంగారెడ్డిగూడెం ఆర్డిఓ రమణ ,పోలవరం డిఎస్పి వెంకటేశ్వరరావు ,డిఎం సివిల్ సప్లై శ్రీలక్ష్మి, డీఎస్ఓ ప్రతాపరెడ్డి , డి సి హెచ్ డాక్టర్ పాల్ ,జిల్లా ఫైర్ ఆఫీసర్ రత్నబాబు ,ఏపీ ఈపీడీసిల్ సాల్మన్ రాజు ,పోలవరం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ,వివిధ శాఖల అధికారులు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ , 7 ఏడు మండలాల జనసేన ప్రెసిడెంట్లు, టిడిపి ప్రెసిడెంట్లు ,బిజెపి ప్రెసిడెంట్లు, ముఖ్య ఎన్డీఏ కూటమి నాయకుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఠాపురం టౌన్ లో జగ్గయ్య - చెరువు లో ఉన్న అపార్ట్మెంట్స్ -మురుకు కాలవులను పరిశీలించిన వర్మ

**-15 వార్డు తొమ్మిదవ సచివాలయం లో ఎక్కడ చెత్త అక్కడే డ్రైన్లు క్లీన్ -చేయకపోవడం వల్ల విపరీతమైన -దోమలు పెరిగిపోయిన వర్మ**
**-ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న దోమల -బెడద . మురికి డ్రైన్లు ఎక్కడ చెత్త అక్కడే**
**-పట్టించుకోని మున్సిపల్ కమిషనర్**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో తొమ్మిదవ సచివాలయం శానిటేషన్ సెక్రటరీ వార్డుల్లో సక్రమంగా పనిచేయట్లేదని పని చేసి ఉంటే కనుక ఇలాంటి ప్రాబ్లమ్స్ వచ్చే కాదని వర్మ అన్నారు అలాగే జగ్గయ్య చెరువులో ప్రభుత్వ అపార్ట్మెంట్లు వాటర్ ట్యాంక్ క్లీనింగ్, చుట్టుపక్కల శానిటేషన్ మరియు పైపులు లీకేజీ గురించి తెసుకోవడం కోసం జగ్గయ్య చెరువులో గల అపార్ట్మెంట్స్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎస్వీఎస్ఎన్ వర్మ సందర్శించడం జరిగింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ సన్మోహన్ తో మాట్లాడటం జరిగింది, వారు ఒక వారం రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పి తెలియజేయడం కూడా జరిగింది. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన జగ్గయ్య చెరువులో గల అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నామని, సమస్యలు పై దృష్టి పెట్టాలని అర్జీ తెలియజేసారు. అక్కడ గల పలు సమస్యలను ఈ క్రింది తెలియపరచడమైనది. పిఠాపురం మున్సిపాలిటి శానిటేషన్ చేయకపోవడంతో అపార్ట్మెంట్లు చుట్టూ అంతా కూడా దుర్గన్నంతో డ్రైన్లు బ్లాక్ అయిపోయి, చెత్త చెదారంతో నిండిపోయి ఉండి, పిల్లలు ఆరోగ్యాలతో పాటు కాలనీ వాసులు ఆరోగ్యాలు పాడై, జ్వ రా ల తో బాధపడుతున్నారు.. సెప్టిక్ ట్యాంకులు క్లీనింగ్ లేక ట్యాంకులు నిండి పోయి, అవి పొంగి పొర్లి చుట్టుపక్కల నివాసం ఉండడానికి ఇబ్బందికర పరిస్థితి ఇక్కడ కలిగి ఉన్నది. పైనుంచి వచ్చే డ్రైనేజీ పైపులు మంచినీళ్లు పైపులు అన్నీ కూడా పగిలిపోయి లీకులతో ఉన్నవి.అపార్ట్మెంట్ పైనున్న వాటర్ ట్యాంక్స్ కూడా ఎప్పుడు కూడా క్లీనింగ్ చేయట్లేదు, అదే విధంగా కలుషితంతో మంచినీళ్లు తాగుతున్నారు.అక్కడ ప్రజలు చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో నివాసం ఉండడానికి, సుమారుగా 250 కుటుంబాలు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఈ కార్యక్రమంలో సోము సత్యనారాయణ, కోరుప్రోలు శ్రీను, అల్లవరపు నగేష్, నల్లా శ్రీను, వాసంశెట్టి సూరిబాబు, ఆగంటి లోవ, గాయత్రీ, కేతరపు కృష్ణ, కర్నాసుల రాజా, రాయవరపు తిరుమలరావు, గుత్తుల రామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చెల్లుబోయిన సతీష్ జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం టౌన్ లో జనసేన నాయకుడు చెల్లుబోయిన సతీష్ జన్మదిన వేడుకలు ఘనంగా పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ పూలమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఆయన తండ్రి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయంలోకి వచ్చి రెండు సార్లు పిఠాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్గా పనిచేశారని అదే బాటలో నడిచేందుకు సతీష్ కూడా సాఫ్ట్వేర్ ఎంప్లాయ్ గా ఉద్యోగం చేస్తూ మరో ప్రక్క జనసేన పార్టీలో పలుసేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంజలి ఆత్మహత్య కేసులో దువ్వాడ మాధవరావు ( దీపక్ )అరెస్ట్



ప్రజా భూమి, జీలుగుమిల్లి / రాజమండ్రి

అంజలి ఆత్మహత్యాయత్నం కేసులో దువ్వాడ మాధవరావును ( దీపక్) అరెస్టు చేసినట్లు ప్రకాష్ నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ బాజిల్ చెప్పారు.తూర్పు గోదావరి జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ డి.నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్. మరియు సౌత్ జోన్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఎస్. భవ్య కిషోర్ ఆదేశాల ప్రకారం. రాజమహేంద్రవరం ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినటువంటి ఫార్మాలజిస్ట్ ఆత్మహత్య ప్రయత్నం కేసులో ముద్దాయి అయినటు వంటి దువ్వాడ మాధవ రావు దీపక్, సన్నాఫ్ అనంద రావు ను ఈరోజు ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ప్రత్యేక నిఘా పెట్టి ఈ రోజున ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. దర్యాప్తులో భాగంగా ఫిర్యాది చెప్పిన వివరాలు ఏమనగా ఫిర్యాది రౌతుగూడెం గ్రామం, జీలుగుమిల్లి మండలం, ఏలూరు జిల్లా అని ఆయన వ్యవసాయం చేస్తూ జీవిస్తునట్లు, ఆయనకు ఒక కుమార్తె ఉన్నట్లు, ఆయన కుమార్తె నల్లపు నాగంజలి వికాస్ ఫార్మా కాలేజీ నందు ఫార్మ్- డి ఫైనల్ ఇయర్ చదువ ుతున్నట్లు, అలాగే కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ నందు 9 నెలల నుండి ఫార్మాలజిస్ట్ గా పని చేస్తూ, ప్రకాష్ నగర్ నందు గల కిమ్స్ హాస్పిటల్ అ జీ మ్ దీపక్ ఆఫీస్ ప్రక్కన ఒక రూమ్ లో రెంట్ కి ఉంటునట్లు తెలిపినారు. ఒక రోజు ఫిర్యాది తన కుమార్తెను కలుసుకునేందుకు తన రూమ్ కి వెళ్ళగా ఆవిడ డల్ గా ఉండటం గమనించి ఏమైంది అని అడుగగా అప్పుడు ఆవిడ బొల్లినేని హాస్పిటల్ నందు ఏజీఎంగా గా పని చేస్తున దువ్వాడ మాధవ రావు దీపక్ అనే వ్యక్తి ఆమె వెనకాల ప్రేమ పేరుతో తిరిగి లైంగికంగా వేదించడం, ప్రేమించానని నమ్మించి, శారీరకంగా వాడుకొని, ఎవరికి చెప్పొదు అని బెదిరించినట్లు ఆవిడని బ్లాకు మెయిల్ చేయడం చేస్తున్నాడని తెలిపి బాధపడినట్లు తెలిపినారు. 23 వ తీదిన సాయంత్రం ఫిర్యాదికి బొల్లినేని హాస్పిటల్ నుండి ఫోన్ వచ్చినట్లు అందులో ఫిర్యాది కుమార్తె కళ్ళు తిరిగి పడిపోయినది అని తెలిపినట్లు. అంతటా ఫిర్యాది తన బంధువులతో కలిసి వచ్చి చూడగా తన కుమార్తె అపస్మారక స్తితిలో ఉన్నట్లు. అవిడ రూమ్ వద్ద ఆమె డైరీ లో ఒక సూసైడ్ నోట్ దొరికినట్లు అందులో ఆమె దీపక్ తనను ప్రేమిస్తునట్లు, లైగికంగా వేదిస్తునట్లు, శారీరకముగా అనుభవించి, టార్చర్ చేస్తునట్లు, ఆ టార్చర్ బరించలేక (ఆమె వేక్యూరోనియం బ్రోమిదే 10 ఎంజి ఇంజక్షన్ తీసుకొని), టార్చర్ చేసిన వారి ప్రోద్బలంతో చనిపోతునట్లు వ్రాసి ఉన్నాదని తెలిపినారు. ప్రాథమిక సాక్షాదారాలు ప్రకారం ఇప్పటివరకు ఉన్న ఎవిడెన్స్ ప్రకారం ఈ కేసులో ముద్దాయి అయిన దువ్వాడ మాధవ రావు దీపక్ ను ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఆర్ . ఎస్.కె . బజలాల్ అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి తదుపరి విచారణ నిమ్మితం రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు.

# నిరుపేదలకు గీసాల చారిటబుల్ సొసైటీ నిత్యవసర సరుకులు అందజేత

ప్రజా భూమి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం జల్లూరు గ్రామానికి చెందిన గీసాల చారిటబుల్ సోసైటీ ఉప్పాడ కొత్తపల్లి మండలం మూలపేట గ్రామంలో 30 నిరుపేద కుటుంబాలకు కుటుంబానికి వెయ్యి రూపాయలు విలువగల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సహాయం పొందినవారు మాట్లాడుతూ తమ కుటుంబం ఈ సరుకుల వల్ల ఒక నెల రోజులు తమ కుటుంబ పోషణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సహాయం పొందిన వారు గీసాల చారిటబుల్ సొసైటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా గీసాల చారిటబుల్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడమే తమ సొసైటి ముఖ్య ఉద్దేశ్యం అని, పది మందికి సహయం చేయడానికి కృషి చేస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గీసాల చారిటబుల్ సొసైటీ ప్రెసిడెంట్ జి.సత్యానందం, వైస్ ప్రెసిడెంట్ బి.రామ్మోహనరావు, సెక్రటరి డి.సియోన్, ట్రెజరర్ వి.ఏడుకొండలు, జాయింట్ సెక్రటరి ఎన్.రాజశేఖర్, మెంబర్స్ డి.చంటిబాబు, బి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యాలయం నుంచి నవోదయ కి ఆరుగురు విద్యార్థులు ఎంపిక...

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో ఆదర్శ విద్యాలయం వారి స్వీయ పర్యవేక్షణ లో శ్రీ లక్ష్మి నవోదయ కోచింగ్ సెంటర్ లోతొలి ప్రయ్నంలోనే అత్యుత్తమ పలితాలు. నవోదయ ప్రవేశ పరీక్ష లో అర్హత కొరకు ప్రత్తిపాడు, కిర్లంపూడి మండలాలకుచెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు శ్రీ లక్ష్మి కోచింగ్ సెంటర్ ధర్మవరంలో 20 మంది విద్యార్థులు కోచింగ్ తీసుకోగా వారిలో 6 మంది విద్యార్థులు విజయం సాధించారు. విజయం సాధించిన వారిలోఉన్న విద్యార్థులు గుండారపు చరిష్మఆదర్శ విద్యాలయం ధర్మవరం నక్కా విఘ్న రాఘవిఆదర్శ విద్యాలయం ధర్మవరం బోడ సాత్విక్ నోబుల్ బ్రెయిన్ ట్రీ స్కూల్దివిలి మద్దాల రమణీ వేంకట కార్తీకదుర్గా ప్రసాద్ స్కూల్ సామర్లకోట కురతాల లాస్యవిజ్ఞాన భారతి తామరాడ. రాపర్తి సాయిశ్రీ రిషిక్ప్రగతి ప్రత్తిపాడు. ఈ కొచింగ్ సెంటరు లో విద్యా బోధన అందించిన ఉగ్గిరాల అయ్యప్ప మాస్టర్గాబు నందిని టీచర్లను సత్కరించి అభినందించారు. ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ దాడి చిన్నారావుప్రిన్సిపాల్ దాడి వేంకట రమణహెడ్ మాస్టర్ దాడి రాంబాబు పాల్గొన్నారు.

# బద్రవరంలో విశిష్టత రైతు గుర్తింపు.....
## మండల వ్యవసాయ శాఖ అధికారిని బి. జ్యోతి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం భద్రవరం గ్రామంలో విశిష్ట రైతు గుర్తింపు సంఖ్య సమీక్షించుటకు మండల వ్యవసాయ అధికారి బి. జ్యోతి గ్రామసభ నిర్వహించినారు. ఇందులో భాగంగా మండలంలో ఇప్పటికే ఐదువేల మంది రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య అనేది రిజిస్టర్ చేయడం జరిగిందని భద్రవరం రైతులు 200 మంది ఇంకా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు . పెండింగ్ ఉన్న రైతులు పేర్లు లిస్టులో చదివి వినిపించారు. విశిష్ట గుర్తింపు సంఖ్య ద్వారానే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఇన్సూరెన్స్, పంట నష్టం, ధాన్యం కొనుగోలు వంటివి జరుగుతాయని రైతులకు తెలియజేశారు . పొలం ఉండి గ్రామంలో లేని రైతులకు ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తామని ఈ విషయం తమ బంధువులకు తెలియజేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో వేసవిలో విత్తుకునే అపరాల విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూనపు రెడ్డి సుబ్బారావు గ్రామ నాయకులు జిగటాపు సూరిబాబు , వీఆర్వో బాలరాజు సత్య అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ , సింహాద్రి అగ్రికల్చర్ అసిస్టెంట్ ,బందెల బాబ్జి ,ఏనుగంటి అప్పారావు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవోదయకు పాఠశాలకు ఎంపికైన కరోతి మోహన్ సాయి కీర్తనలను అభినందించిన

## మండల విద్యాశాఖ అధికారులు బి అబ్బాయి కే వరలక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలం ఎర్రవరం న్యూ కాలనీలో గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5 వ తరగతి చదువుతున్న విద్యార్థిని కర్రోతు మోహన సాయి కీర్తన నవోదయ లో 6 వ తరగతిలో ప్రవేశానికి ఎంపిక కాబడినందుకు ఏలేశ్వరం మండల విద్యాశాఖాధికారులు బి . అబ్బాయి కే. వరలక్ష్మి హర్షం వ్యక్తంచేసారు. నవోదయలో సీటు సాధించిన విద్యార్థిని మోహన్ సాయి కీర్తనను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యవేణి ని, ఉపాధ్యాయులను వారు అభినందించారు. ప్రైవేట్ పాఠశాలల వైపు ఆకర్షలవుతున్న ఈ రోజుల్లో తన కుమార్తెను తాను పనిచేయుచున్న పాఠశాలలోనే చేర్పించి నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించే విధంగా శిక్షణ ఇచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచిన ఆ పాఠశాల ఉపాధ్యాయినీ కే .దేవదేవి న్ని అందరూ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఆమె గతంలో తాను పనిచేసిన ఏలేశ్వరం అంబేద్కర్ నగర్ ఎంపీపీ స్కూల్ లో కూడా నవోదయకు శిక్షణ ఇచ్చి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యేటట్లు కృషి చేసిన విషయాన్ని కూడా ఉపాధ్యాయులు అందరూ ఈ సందర్భంగా జ్ఞప్తికి తెచ్చుకోవడం జరిగింది. ఈ అభినందన కార్యక్రమంలో మండల యుటిఎఫ్ నాయకులు జట్ల సోమరాజు శిడగం సంజీవ్ కడింశెట్టి రవి ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థులకి అవార్డుల ప్రదానం

ప్రజా భూమి ప్రతినిధి పత్తిపాడు,



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో జరిగిన నేషనల్ ఛాంపియన్ షిప్ 2024-25 వ సంవత్సరంలో జరిగిన క్వాలిఫైయింగ్ రౌండ్లో ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రదర్శన ప్రదర్శించినందుకు మరియు జాతీయ ఛాంపియన్ షిప్ 2024-25 సెమీ ఫైనల్స్ కు ఎంపిక అయినందుకు ఎక్సలెన్స్ సర్టిఫికెట్ లీడ్ గ్రూప్ వారు జల్లూరి మోక్షజ్ఞ 2వ తరగతి,అట్ల పవన దీప్తి,3వ తరగతి దాసం మహాలక్ష్మి,4 వ తరగతి అమరావతి,దుర్గా వినయ్ 6వ తరగతులు చదువుతున్న చిన్నారులకు బహుమతులు ప్రదానం చేయగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు ఆధ్వర్యంలో చిన్నారులను అభినందించి,పాఠశాలలో జరిగే అసెంబ్లీలో ప్రధానోపాధ్యాయులు దాకే సత్య నారాయణ బహుమతులు అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఓ నాగేశ్వరరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యప్రభ సారధ్యంలోప్రత్తిపాడు నియోజకవర్గ రోడ్లకు మహర్దశ-వెన్నా శివ

ప్రజా భూమి శంఖవరం

నియోజకవర్గంలో గుంతలు లేని రోడ్డులే ఎమ్మెల్యే సత్యప్రభ చేయమని రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ, తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్ అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,శంఖవరం మండలం సీతంపేట గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బద్ది రామారావు,టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్నా శివ,తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో చాలా



రోడ్లు గత కొన్ని సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోక అధ్వాన్నంగా తయారయ్యాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్యే సత్యప్రభ రాజా చొరవతో రోడ్లకు మహర్దశ కలిగిందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా బీటీ రోడ్లు,సీసీ రోడ్లకు 15.83 కోట్లు మంజూరు చేయడం జరిగిందని,అందులో 4.98 కోట్లు శంఖవరం మండలానికి మంజూరు చేయించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజాకి, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి శంఖవరం మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో పోలం చిన్న,మెరపల నరసయ్య,బొమ్మిడి సత్తిబాబు, కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్,ఈగల దేవుడు,పిర్ల అప్పారావు,కర్రి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు పోలీస్ స్టేషనుకు సాగిరాజు మెమోరియల్ ఫౌండేషన్ద్వారా ఉచితంగా జిరాక్స్ మిషన్

## అభినందనలు తెలిపిన ఎస్ ఐ లక్ష్మి కాంతం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు పోలీస్ స్టేషనుకి ప్రత్తిపాడు మండలం గజ్జనపూడికి చెందిన సాగిరాజు అచ్యుతరామరాజు, అచ్చుతాయమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా జిరాక్స్ మిషన్ ను ఎస్ ఐ ఎస్ లక్ష్మి కాంతం కి దాట్ల ప్రసాదరాజు,దాకారపు కృష్ణ,గొంప గంగరాజు,పంపన శ్రీనివాస్,సింగిడి అప్పలకొండ,నీలి రాజబాబు చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మికాంతం



వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్ లక్ష్మికాంతం మాట్లాడుతూ పోలీస్ స్టేషనుకి జిరాక్స్ మిషన్ అవసరమని గుర్తించి అందించిన సాగిరాజు అచ్యుత రామరాజు,అచ్చుతాయమ్మ మెమోరియల్ ఫౌండేషన్ వారికి పోలీస్ స్టేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని అన్నారు. ఫౌండేషన్ ద్వారా వచ్చి జిరాక్స్ మిషన్ అందించిన దాట్ల ప్రసాదరాజు,దాకారపు కృష్ణ,గొంప గంగరాజు,పంపన శ్రీనివాస్సింగిడి అప్పలకొండ, నీలి రాజబాబులని ఎస్సై ఎస్ లక్ష్మికాంతం ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో పీసీలు శివ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యప్రభ చొరవతో ప్రత్తిపాడు నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి

## మండల కూటమి శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గము అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గ కూటమి శ్రేణులు మీడియాతో గురువారం అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు అమరాది వెంకట్రావు,మండల ప్రధాన కార్యదర్శి జంకల ఫకీర్, కూటమి నాయకులు మాట్లాడుతూ



ప్రత్తిపాడు నియోజకవర్గానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చొరవతో గ్రామంలో ఉన్న రోడ్ల అభివృద్ధికి 15.83 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి భారీగా నిధులు కేటాయించి అభివృద్ధికి దోహదపడుతున్నారన్నారు. ఎమ్మెల్యే సత్యప్రభ కృషితో మునుపెన్నడు లేనివిధంగా నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కొమ్ముల కన్నబాబు,మంతెన వెంకటరమణ, లొండ లోవరాజు,దాకారపు కృష్ణ,పల్లా గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా కృషితోనే ప్రత్తిపాడు నియోజకవర్గంలో రహదారులకు మహర్దశ

## ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి అలియాస్ బుజ్జి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి)ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా అన్ని శాఖలను సమన్వయ పరుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో చాలా రోడ్లు గత కొన్ని సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోక అధ్వాన్నంగా తయారయ్యాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్యే




సత్య ప్రభ రాజా చొరవతో రోడ్లకు మహర్దశ కలిగిందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా బీటీ రోడ్లు, సీసీ రోడ్లకు 15.83 కోట్లు మంజూరు చేయడం జరిగిందనీ అందులో 2.67 కోట్లు ఏలేశ్వరం మండలానికి మంజూరు చేయించిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజాకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి ఏలేశ్వరం మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుసూతి అప్పలరాజు (బూరయ్య) మాజీ జెడ్పీటీసీ జ్యోతుల పెదబాబు ఎంపీటీసీ పసల సూరిబాబు క్లస్టర్ ఇన్చార్జి ధనేకుల భద్రం బసా ప్రసాద్ ఎస్.జి.వి సుబ్బరాజు చిక్కాల లక్ష్మణరావు కొప్పుల బాబ్జి పలివెల వెంకటేశ్వరరావు నూకతాటి ఈశ్వరరావు పలివెల శ్రీను జిగటాపు సూరిబాబు బుద్దా ఈశ్వరరావు కర్రి సుబ్బారావు పెంటకోట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవులకు తీరని లోటు...

**ప్రవీణ్ పగడాల భృతిపై వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం పూర్తి విచారణ చేయాలి.**
**పాస్టర్లంటే ప్రార్థన చేసి మంచిని కోరటం కానీ చెడుని చేయమని దేవుని కోరము..**
**సోషల్ మీడియాలో క్రైస్తవులపై అనేక రకాల పోస్టు పెడుతున్నారు దానిపై ప్రభుత్వం దుస్థితి సారించాలి..**
**అసత్య ప్రచారం చేస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి..**
**ఏలేశ్వరం మండల ఫాస్టేస్ట్ ఫెలోషిప్ అధ్యక్షుడు పాల్ ప్రసాద్**



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

స్థానిక బెరాకా ప్రార్థన మందిరంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గురువారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కే.పాల్ ప్రసాద్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవులకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సోదరులందరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు .ప్రవీణ్ పగడాల మృతి పై వచ్చిన అనుమానల పై ప్రభుత్వం పూర్తి విచారణ జరిపి నిజ నిర్ధారణ చేయాలని ప్రభుత్వాన్ని ఏలేశ్వరం పాస్టర్స్ ఫెల్లోషిప్ విజ్ఞప్తి చేసింది .అంతే కాకుండా పాస్టర్లు అంటే ప్రార్థన చేసిఅందరికి మంచి కోరూతు దేవుడికి మొర పెడతాం కానీ ప్రజలకు గాని మరెవ్వరికీ గాని చెడు చేయమని మొర పెట్టమన్నారు . ఏలేశ్వరం పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు జాన్ విల్సన్ బాబు మాట్లాడుతూ క్రైస్తవ్యం అంటే మతం కాదని మార్గమని వెల్లడించారు. భారతదేశం లౌకిక వాద దేశమని ఈ దేశంలో అన్ని బతాలవారు అన్ని కులాలవారు అన్ని వర్గాల వారు నివసించుచు వారి వారి ఆరాధ్య దైవాలను పూజించుకుంటూ ఆరాధించుకుంటూ కొలుసుకుంటూ ఉండేందుకు భారత రాజ్యాంగం లో లిఖితపూర్వకంగా రాసి ఉందని ఆయన వెల్లడించారు. ఏ ఒక్క మతాన్ని దూషించడం కానీ ఏ ఒక్కరిని అవమానపరచడం గాని చేయకూడదని ఆ విధంగా చేస్తే శిక్షార్హులవుతారని రాజ్యాంగం చెబుతున్న కొంతమంది దుండగులు క్రైస్తవ్యం పై దుష్ప్రచారం చేస్తూ దాడులు నిర్వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్య మంచి పద్ధతి కాదని ఆయన హితోపదేశం చేశారు. పరిశుద్ధ గ్రంథములో ప్రతి ఒక్కరిని ప్రేమించమని తండ్రి కుమారు దైన యేసుక్రీస్తు ద్వారా ప్రపంచానికి వెల్లడించారన్నారు. ప్రవీణ్ పగడాల మృతిపై కొంతమంది వ్యక్తులు స్పందిస్తూ మీ దేవుడు నిజమైన వాడైతే అతన్నే తిరిగి బ్రతికించాలని సవాల్ విసిరారని ఇది ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. మరి కొంతమందిని ఆ మాదిరిగానే చంపుతామని కూడా సోషల్ మీడియాలో పోస్టింగ్లు పెడుతున్నారని దీనిపై కూడా ప్రభుత్వం స్పందించాలని ఏలేశ్వరం పాస్టర్స్ ఫెలోషిప్ డిమాండ్ చేసింది. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరూ ఒకరినొకరు గౌరవించుకోవాలి అని మతసామరస్యాన్ని కాపాడాలని ఏ మతాన్ని కించపరచరాదని స్పష్టంగా తెలియజేస్తున్నా, చదువురాని వ్యక్తులు అనేక విధాలుగా క్రైస్తవులను హింసించడానికి పురుగోల్పుతున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిపై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దృష్టించకపోతే దేశంలో మతసామరస్యం కోరవడి శాంతి భద్రతలకు పెను ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియా లో క్రైస్తవుల పై అనేక రకాలుగా దృష్టా పోస్టులు పెడు తున్నారని దానిపై ప్రభుత్వం దృష్టి సారించి అలా పోస్టులు పెట్టే వారిని కనిపెట్టి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని జాన్ విల్సన్ బాబు విజ్ఞప్తి చేసారు . ఈ సమావేశంలో ఏలేశ్వరం పాస్టర్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు ఏబీవీ ప్రసాద్,కార్యదర్శి సంపత్ ప్రభుదాస్,ట్రెజరర్ వాసా సామ్యేల్,పల్లి నెల్సన్, శామ్యూల్,జాన్ విల్సన్,ఎలైజా, కె.మణీ కుమార్,బి. సునీత పాల్,వి.సురేష్,వాసా లాజర్స్ బాబు,పొతల రమేష్, గంటా రాజు, కే సమర్పణ రావు,వి.బార్న బాస్ తదితరులు పాల్గొన్నారు.

# 23 కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ సాయం
## బాధిత కుటుంబాలకు అందజేసిన యనమల దివ్య

ప్రజాభూమి తుని

ఎమ్మెల్యే యనమల దివ్య నిధుల రాబట్టడంలో మేటనిపించుకుంటున్నారు. ఓవైపు అభివృద్ధి పథకాలకు దండిగా నిధులు రాబడుతున్న ఎమ్మెల్యే మరోవైపు ప్రజలకు ఆర్థిక ప్రయోజనాలు సమకూరుస్తున్నారు. అనారోగ్యంతోమంచాన పడ్డ బాధితులకు వైద్యపరమైన ఖర్చులకు సాధ్యమైనంత తొందరగా సీఎం రిలీఫ్ కింద ఆర్థిక ఊతం అందిస్తున్నారు. గడిచిన మూడు నెలల కాలంలో తుని అర్బన్,రూరల్, తొండంగి, కోటనందూరు మండలాలకు చెందిన 29మందికి 28లక్షలరెండువేల రూపాయల ఆర్థిక ప్రయోజనం ఎమ్మెల్యే కృషి ఫలితంగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద అందుకున్నారు. ఇవాళ తేటగుంట క్యాంప్



కార్యాలయంలో ప్రభుత్వ విఫ్ యనమల దివ్య 23మందికి 21లక్షల,22వేల రూపాయల సీఎం రిలీఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజాభూమి

రాజమహేంద్రవరం,

## కాట్రేనికోన ఎంపిపిగా కోలాటి సత్యవతి

ప్రజాభూమి, అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలపరిషత్ చైర్మెన్ గా మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన పల్లం ఎంపిటిసి కోలాటి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారంమండలపరిషత్ కార్యాలయం లో జరిగిన ఎన్నికలలో వైసిపి ఎంపిటిసి లంతా హాజర య్యారు. బిసి మహిళకు కేటాయించిన చైర్మెన్ పదవి పై శెట్టిబలిజ సామాజికవర్గం తమవర్గానికి ఇవ్వాలని పట్టుపట్టారు . రహస్య సమావేశాలు కూడా ఏర్పాటు చేసుకున్నారు. పార్టీ శ్రేణులురంగంలో దిగి పరిస్థితి చక్కది ద్దారు. మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ భవిష్యత్‌ను దృష్టి లోపెట్టుకుని మారుతున్న పరిస్తితులు కనుగుణంగా తన సామాజికవర్గానికే పట్టం కట్టారు. ఎంపిపి పాలెపు లక్ష్మి అనారోగ్యంతో మృతి చెంద డంతో ఖాళీ ఏర్పడగా వైస్ చైర్మెన్ గా ఉన్న కందికుప్ప ఎంపిటిసి ఏడిద అరుణ ఎంపిపి బాధ్యతలు నిర్వహించారు . మొత్తం 21 ఎంపిటిసిలకు ఒకరు మృతిచెందగా ఒకరు రాజీనామాచేసారు. 19 మంది సభ్యులుకు 16 మంది వైసిపికి చెందినవారుకాగా ముగ్గురు టిడిపికి చెందిన వారున్నారు. వారు సమావేశానికి రాలేదు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి కుటుంబానికి న్యాయం చేయాలి

### క్రైస్తవ ఐక్య సంఘాల డిమాండ్

ప్రజా భూమి అమలాపురం



పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ధర్యాప్తు వేగవంతం చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన కుటుంబానికి న్యాయంచేయాలని క్రైస్తవ సంఘాలు డిమాండ్ చేసాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మైనారిటీ లమీద క్రైస్తవులు మీద అల్పసంఖ్యాక వర్గాలపై దాడులు పెరిగి పోయా యని వీటికి బాధ్యత ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు . ప్రవీణ్ పగడాల మృతి అనుమానాస్పదంగావుందని సక్రమంగా దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేసారు. అంబె ద్కర్ కోనసీమ జిల్లా నలు మూలలకు చెందిన క్రైస్తవులు అమలాపురం గడియారం స్థంభం సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు బారీ ర్యాలి నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్న చేపట్టారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందజేసారు. జిల్లాలో అన్ని శాఖలకు చెందిన క్రైస్తవులు పాల్గొన్నారు. మద్దతుగా వివిధ పార్టీలుకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పెంటర్స్ డే వేడుకలు

ప్రజా భూమి అమలాపురం




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దుర్గా మల్లేశ్వర స్వామి కార్పెంటర్ చేతివృత్తుల సంక్షేమ సేవాసంఘం కార్యాలయంలో రాష్ట్ర కార్పెంటర్ వ్యవస్థాపక అధ్యక్షులు వేముల కన్న ప్రసాద్ పిలుపు మేరకు కార్పెంటర్ డే వేడుకులు గురువారం అమలాపురంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన వహించారు. సంఘసభ్యులఆధ్వర్యంలో కార్పెంటర్ జెండాఆవిష్కరణ చేసినారు, ఈసందర్భంగామాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు వచ్చి కార్పెంట ర్లకు పనిలో ఉపాధి లేకుండా చేస్తున్నాయని, టింబర్ డిపో వారు రెడీమేడ్ గుమ్మాలు కిటుకిలు తయారుచేసి అమ్ముట వలన ఉపాధి కోల్పోతున్నారని, వీటిని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని, 50సంవత్సరాలనిండినకార్పెంటర్లకు పెన్షన్లు మంజూరు చేయాలని, ఆరోగ్యశ్రీలో కార్పెంటర్లకు ప్రమాదవశాత్తుమిషనరీలద్వారా కాలు చేతులు తెగిపోవడం వలన కార్పొరేట్ వైద్యం అందించాలని, రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల బోర్డు ఏర్పాటు చేయాలని తదితర సమస్యలపై ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గున్నేపల్లి భీమశంకరం, పితాని బేబీ రావు, కొనుకు వెంకటేశ్వరరావు, కెతసోమేశ్వరరావు, సాధనాలరామకృష్ణ,కుసుమే నరసింహారాజు, తల్లోజు మల్లేశ్వరరావు, దంగేటి రామకృష్ణ పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి వైసీపీ ఇంచార్జి పరామర్శ

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణంలో ఇటీవల మృతిచెందిన నున్న బోయిన మంగాయమ్మ, కుటుంబ సభ్యులను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు,రామచంద్రపురం నియోజకవర్గ వైయస్సార్ సిపి ఇంచార్జి, పిల్లి సూర్యప్రకాష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు ,కార్యకర్తలు , తదితరులు ఉన్నారు.

## తామరపల్లిలో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన.

ప్రజాభూమి,రామచంద్రపురం.





కె. గంగవరం మండలం తామరపల్లి గ్రామంలో నూతనంగా చేపట్ట నున్న డ్రైనేజీ నిర్మాణానికి డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు, రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల కన్వీనర్ పెట్ట శ్రీను , కె.గంగవరం మండల ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు , తామరపల్లి సర్పంచ్ తోకల మంగా శ్రీను, ఉప సర్పంచ్ నెక్కంటి వీరభద్రం , కూళ్ల సర్పంచ్ చిల్లి నాగేశ్వరరావు , పాణింగపల్లి సర్పంచ్ చీకట్ల సునిత గోపాలం,ఎంపీటీసీ నీతిపూడి మధుబాల వెంకటరావు, కోట సర్పంచ్ మల్లిడి వెంకటరావు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పండుల గోవిందరాజు , వైఎస్ఆర్సీపీ నాయకులు చిట్టూరి చిన్ని ,గంగవరం మండల యువజన విభాగ అధ్యక్షులు మెడిశెట్టి గోవిందరాజు, గంగవరం మండల సోషల్ మీడియా అధ్యక్షుడు జంగం సత్తిబాబు, యెంటపల్లి నాని, దేవపాటి రాంబాబు,మెడిశెట్టి దుర్గారావు, ఎస్సీ,బీసీ సంఘాల పెద్దలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టపరమైన సూత్రాలు సహజ న్యాయానికి కట్టుబడే రీసర్వే పక్రియ : జె సి టి.నిశాంతి

ప్రజాభూమి, అమలాపురం



రాష్ట్ర ప్రభుత్వం అత్యం త ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన రీసర్వే ప్రక్రియ చట్టపరమైన సూత్రాలు, సహజ న్యాయానికి కట్టుబడి నిర్వహించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి తాసిల్దార్లు ఉప తాసిల్దార్లు సర్వేయర్లు వీఆర్వోలకు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని మూడు డివిజన్లకు చెందిన తాసిల్దార్లు ఉప తాసిల్దా ర్లు మండల గ్రామ సర్వే యర్లు వీఆర్వోలతో రీసర్వే పై శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పైలెట్ కార్యక్రమం దాదాపుగా పూర్తిగా వస్తుందని రెండవ దశలో ప్రతి మండలంలో రెండు గ్రామాలను ఎంపిక చేసి సర్వే నిర్వహించాలని జా యింట్ కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణలో పైలెట్ గ్రామా లలో క్షేత్రస్థాయిలో ఉత్ప న్నమైన సమస్యలు దిద్దుబాటు, వెబ్ లాండ్, మొబైల్ అప్లికేషన్ డేటా ఎంట్రీ,, రీ సర్వే సమయ పాలన దిశగా రెండో విడత సర్వే నిర్వహణ, ఉప తాసిల్దా ర్లు లేవనెత్తిన సమస్యలు, , సబ్ డివిజన్, ఆక్వా చెరువులతో జాయింట్ ఎల్పిఎం రూపకల్పన ఇత్యాది అంశాలపై శిక్షణ ద్వారా అవగాహన కల్పించారు. రీ సర్వే ఉద్దేశ్యాన్ని భూ యాజమాన్యాలకు తెలపాల న్నారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవాలని రీసర్వే కార్యకలాపాలను సజా వుగా నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు సమస్యలను పరిష్కరించ డానికి రీసర్వే అధికారులకు విస్తృత అధికారాలు మంజూ రు చేయబ డ్డాయన్నారు.. ఆధునిక రీసర్వే ప్రయ త్నాలలో అధునాతన సాంకేతికత పాత్రను హైలైట్ చేస్తూ, చట్టపర మైన నిబంధనలపై స్పష్టమైన అవగాహన పొం దాలని అధి కారులను కోరారు. ఆర్డీవోలు ప్రసంగిస్తూ రీసర్వే విధానం ప్రయోజనాల పై వివరణాత్మక వివరణలు భూ యాజమాన్యాలకు ఇవ్వాలని, రీసర్వే సమ యంలో ప్రజల భౌతిక ఉనికి యొక్క ప్రాముఖ్యతను స్పష్టం గా చెప్పాలని మీ-భూమి వెబ్సైట్లోని రికార్డులను యాక్సెస్ చేసే ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని సూచించారు భూ రికార్డుల శుద్ధి ఈ పునః సర్వే ప్రధాన లక్ష్యమన్నారు దీని కోసం సర్వే బృందాలు, జిల్లా కలెక్టర్లు ఇతర జిల్లా స్థాయి అధికారులకు విస్తృతమైన మార్గదర్శకాలు ఉన్నాయ న్నారు భూమి సర్వేను 30 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించాల్సి ఉండగా వివిధ కారణాలతో జరగ లేదని అన్నారు. భూసరి హద్దులను స్పష్టంగా స్థాపిం చడానికి తరువాత భూముల యాజమా న్యాన్ని స్పష్టంగా నిర్ధారించడానికి రీసర్వే ఒక వేదికను ఏర్పాటు చేసింద న్నారు దీనివల్ల భూ వివా దాలు చాలా వరకు తగ్గు తాయని,ఆధునికతను వినియోగించి గ్రామాల్లో డ్రోన్లను ఉపయోగించి రీసర్వే జరుగుతోందని, వీటిని నిరంతరం పనిచేసే రిఫరెన్స్ స్టేషన్లు, ఆర్థో రెక్టిఫైడ్ ఇమేజెస్ తో జోడించి ఓ ఆర్ ఐ అంది న తర్వాత గ్రౌండ్ సర్వే ప్రారంభమవుతుందన్నారు. ప్రతి బృందం తేదీలు సర్వే నంబర్లతో సహా రీసర్వే గురించి సమాచారాన్ని గ్రామ స్తులకు తెలియ జేయ డానికి బాధిత ప్రజలు లేవనెత్తిన సమస్యలను పరిష్కరిం చడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింద న్నారు సర్వే సమయంలో సంబంధిత భూముల యజమానులు అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారం పంపుతారని. వారికి అనుకూల తేదీల్లోనే కొలతలు చేపట్టాలన్నారు. భూయ జమానుల సమక్షంలోనే రీసర్వే చేయాలని స్పష్టం చేశారు. హద్దుల విషయంలో సరైన స్పష్టత ఇవ్వాలని సూచించారు. యజమానులు భూమి వద్దకు వచ్చి హద్దులు చూపిం చేందుకు 3 సార్లు అవకాశం కల్పించాలని తెలిపారు. గతంలో ఉత్ప న్నమైన తప్పులు సరి చేసేందుకే భూములను రీసర్వే చేయనున్నట్లు ప్ర భుత్వం ప్రకటించిం దన్నారు.. అంతేకాకుండా తప్పులు సరి చేసేందుకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణ ద్వారా మరొక సారి లోపాలన్నింటిని గుర్తించి సరిచేసేందుకు పకడ్బందీగా భూముల రీసర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణ యించిందన్నారు.పాస్ బుక్ రూపం కూడా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింద న్నారు. ఈ పాస్ పుస్తకంపై రాజముద్ర క్యూర్ కోడితో వస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో డిఆర్ఓ బిఎల్ఎన్ రాజకుమారి ఆర్డీవోలు పి శ్రీకర్ డి అఖిల కే మాధవి తదితరులు పాల్గొ న్నారు

## ప్రతిభ గల విద్యార్థులకు మలబార్ గోల్డ్ నగదు పురస్కారాలు

ప్రజాభూమి,రామచంద్రపురం.




కృత్తివెంటి ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాలలో గల ప్రతిభ గల విద్యార్థులకు మలబార్ గోల్డ్ తరుపున నగదు పురస్కారాలు అందజేశారు. ఈమేరకు గురువారం మలబార్ గోల్డ్ కాకినాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో కళాశాలలో వివిధ గ్రూపులకు చెందిన 9 మంది ప్రతిభ గల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు స్కాలర్షిప్స్ రూపంలో మొత్తం రూ 86 వేలరూపాయలు నగదు అందజేసి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.సోమశేఖర రావు తెలియజేశారు. వీరిలోకళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సిఎస్ సి విద్యార్థులు సారికకు 8 వేలు, సత్యదుర్గ కు పదివేలు, ఎం పిహెచ్ డబ్ల్యు విద్యార్థిని సంధ్యకు 8 వేలు,ఎంపీసి విద్యార్థిలు భవ్య ,హిమాశంకరి లకు ఒక్కొక్కరికి పదివేలు చొప్పున ,సిఇటి విద్యార్థిని ప్రభావాతికి పదివేలు, బైపీసీ విద్యార్థిని అపర్ణకు పదివేలు హెచ్ ఇసి విద్యార్థిని పార్వతి కి పదివేలు,సిఇసి విద్యార్థిని రేఖకు పదివేలు మొత్తం తొమ్మిది మంది విద్యార్థులు కు 86 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనుపమ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంపై అవగాహన

ప్రజాభూమి, రామచంద్రపురం.





రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ తోపాటు ద్రాక్షారామంలో గాందినగర్ నందు పౌష్టికాహారంపై పలురకాల స్టాల్స్ ఏర్పాటుచేసి అవగాహన కల్పించారు. ఈమేరకు గురువారం ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఢిల్లీ వారిచే అయోడిన్ లోపం వల్ల పిల్లలకు ఎటువంటి అనారోగ్యాలు వస్తాయనే దానిపై పోషణ మేళ. కోనసీమ జిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ ఎస్. ప్రవీణ్, ఆర్ ఎం ఓ డాక్టర్. చక్రధర్, డిజిఓ డాక్టర్ సత్యవేణి, సునీత పాల్గొని పోషణ మేళాకు సంబంధించి స్టాల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎదిగే పిల్లలకు, గర్భిణీలు ,పాలిచ్చు తల్లిలకు ఎటువంటి పౌష్టికాహారం తీసుకోవాలి అనే దానిమీద ఐజిడి ద్వా మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఈసందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నమోదు ప్రక్రియ, (హైటు, వేటు),ఆరోగ్యకరమైన వంట పద్ధతులు, మీఆహారాన్ని తెలుసుకోండి, పౌష్టికాహారం, విషయాలపై అవగాహన కల్పించారు, రింగ్ గేమ్, క్విజ్, ఏపోషకాలు దేని నుండి లభిస్తాయి అనే దాని గురించి అవగాహన కల్పించారు .అనంతరం విజేతలైన పిల్లలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గర్భిణీలు ఆశావర్కర్లు అంగన్వాడీ సిబ్బంది,,ఓ ఆర్ డబ్ల్యు ఎస్ దివ్య, సునీత ,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రస్ ఆర్ట్ ఫెస్టివల్ ను విజయవంతం చేయండి...

### బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ ప్రసన్నశ్రీ, కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి....

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో ఈ నెల 4వ తేదీన జరుగుతున్న ఆర్ట్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. గురువారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ కి ఏపీ సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ చైర్ పర్సన్ పొడపాటి తేజస్వి హాజరై వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తేజస్వి మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో ఈ నెల 4వ తేదీన అమరావతి చిత్రకళ వీధి పేరుతో ఆంధ్రస్ మోస్ట్ వైబ్రెంట్ ఆర్ట్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ హాజరవుతారని, విశ్వవిద్యాలయం తరుపున వీసీ హాజరు కావాలని ఆహ్వానం పలికారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు, ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల తరపున విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన వీసీ మాట్లాడుతూ సృజనాత్మకతను వెలికితీయడానికి సాంస్కృతిక శాఖ నిర్వహిస్తున్న ఆంధ్రస్ ఆర్ట్ ఫెస్టివల్, సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరంలో నిర్వహించడం హర్షనీయమన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆంధ్రస్ ఆర్ట్ ఫెస్టివల్ లో విశ్వవిద్యాలయం మరియు కళాశాలల విద్యార్థులకు ఆర్ట్ ఎగ్జిబిషన్ లో ఉచితంగా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. విశ్వవిద్యాలయం తరపున ఆర్ట్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే విద్యార్థులు పి.ఆర్.వో ఆనంద్ ను సంప్రదించాలన్నారు. మన ప్రాంతంలో జరిగే ఆంధ్రస్ ఆర్ట్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని వీసీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కె. రమణేశ్వరి, డా.రాజరాజేశ్వరి దేవి, పి.ఆర్.వో. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నాలా చట్టం రద్దు చేయడం అనర్థదాయకం

### పౌరసంక్షేమ సంఘంకన్వీనర్ దూసర్ల పూడి రమణ రాజు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చడానికి (నాలా చట్టం) నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్స్ వ్యవసాయేతర భూముల మదింపు చట్టం (నాలా)అడ్డు కావడం వలన రద్దు చేసే ప్రక్రియ చేపట్టడం తాత్కాలిక ప్రయోజనాలు మినహా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు భస్మాసుర హస్తం గా తయారవుతుందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. 1963 నుండి నాలా చట్టం భూమి యాజమాన్యానికి సంబంధించిన చట్టపరమైన అంశాల ను నియంత్రించే సాధనంగా వుందన్నా రు. భూమి యాజమా న్యానికి భూమి బదిలీకి భూమి పన్నుల నియమాలను భూమి వివాదాల పరిష్కారానికి సంబంధించిన నియమాలను నిర్దేశిస్తున్నదన్నారు. అడ్డగోలుగా రియల్ ఎస్టేట్ పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు మార్చుకునే ప్రక్రియను నియంత్రించే చట్టంగా వుండడం వలన రద్దు చేసేందుకు దుస్సాహసం చేయడం తగదన్నారు. 1963లో ప్రవేశపెట్టబడి నాలా చట్టం వలన ఇబ్బందులు వున్నప్పటి కీ అనేక సవరణలు మార్పులు జరిగాయన్నారు. నెత్తి మీద పేలు వున్నాయని గుండు గొరిగితే మనీ కలెక్షన్ సెంటర్ పేరిట నాలా చట్టం రద్దయితే అన్నం పండించే భూములన్నీ తెగనమ్ముకునే వ్యవసాయేతర భూమి గా మారిపోతుందన్నా రు. నాలా చట్టంలో ఎదురయ్యే ఇబ్బందులను ఇప్పటి అవసరాలకు వీలుగా పరిష్కరించాలి తప్ప రద్దు చేయడం విశాలప్రజాక్షేమానికి వినియోగదారుల సంక్షేమానికి మేలు చేయదన్నారు. నాలా చట్టం రద్దు వినాశన కరమని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు పేర్కొన్నారు.

## సురక్షిత కాకినాడకు ప్రభుత్వ ఆర్థిక ప్యాకేజీ కల్పించాలి.....

### ముఖ్యమంత్రి డిప్యూటీ సిఎం ప్రత్యక్షంగా

### జోక్యం వహించి అదుపు తప్పిన పరిస్థితులు చక్కదిద్దాలి......


### పౌరసంక్షేమసంఘంకన్వీనర్ దుసర్లపూడి రమణ రాజు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఒక వైపు డంపింగ్ యార్డుకు చేరని 30 శాతం చెత్తకుప్పలు మరోవైపు క్లీనింగ్ కరువైన 40 శాతం దుర్గంధపు మురుగు కాలువలు వీటికి తోడుగా 50 శాతం వెలగని వీధి దీపాలతో రంగుమారిన కలుషిత జలాల లీకేజీల కుళాయి నీళ్లతో సినిమా రోడ్ లోని ప్రధాన కార్యాలయం మనుగడ లేకుండా తయారైన దుస్థితిలో పేరు గొప్ప తీరు దిబ్బ చందాన స్మార్ట్ సిటీ నిర్వహణ తీవ్రంగా తల్లడిల్లుతోంది. సురక్షిత కాకినాడ నగరానికి ఏమయ్యిందన్న ఆందోళన చెందుతున్న పరిస్థితి సర్వత్రా వుందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టి 10 నెలలయినా కాకినాడలో పౌర సౌకర్యాల కల్పన ఏమాత్రం మెరుగవ్వ లేదన్నారు. ఒకటి రెండు సమస్యలయితే పిర్యాదు చేయవచ్చు అడుగడుగునా సమస్యలుంటే ఎన్నింటి కోసం పిర్యాదు చేయాలన్న అసహనం స్థానికుల్లో వుందన్నారు. పాలక వర్గం లేనందున జవాబుదారీ తనం అవసరం లేదన్నట్టుగా మూడేళ్లుగా కార్పొరేషన్ బడ్జెట్ ప్రకటించకుండా దాపరికం చేస్తున్న తీరు వలన స్థానిక నిర్వహణ పూర్తిగా అదుపు తప్పిందన్నారు. ఆర్థిక మాంద్యం అదనపు ఆదాయప్రణాళికలు కరువవ్వడం ప్రభుత్వం వాడుకున్న నిధులు జమచేయక పోవడం ప్రభుత్వ భవనాల ఆస్తిపన్ను కుళాయి పన్ను వసూళ్ల నిలిచి పోవడం స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదల కాకపోవడం కారణంగా అదుపు తప్పిన దుబారా జరిగిన నిర్వాకంతో కాకినాడ నగర పాలక సంస్థ పూర్తిగా కుదేలైన దుస్థితిని గాడిన పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రమణరాజు డిమాండ్ చేశారు. మూడేళ్లుగా ఆర్థిక సంఘం నిధులు రాకుండా విలీన గ్రామాల పెండింగ్ తో ఎన్నికలు జరగని దురదృష్టం.. జిల్లా కేంద్రానికి పట్టిన గ్రహణంగా వుందన్నారు. కనీసంగా ప్రత్యేక అధికారిసమీక్ష గ్రీవెన్స్ హామీ ఇచ్చిన అఖిలపక్షం నిర్వహణ కరువయ్యాయన్నారు. సిటీ ఎమ్మెల్యే రూరల్ ఎమ్మెల్యే ఎంపీ రాజ్య సభ సభ్యులు శాసన మండలి సభ్యులు కమీషనర్ తో సమావేశం కావడం ద్వారా నగర వెతలు తీర్చే ప్రయత్నం చేయకపోవడం మంచిది కాదన్నారు. స్థానిక ఎన్నికలు వస్తే ప్రచారం నిర్వహించే చట్టసభల ప్రతినిధులు కార్పొరేషన్ లో పౌర సౌకర్యాల కల్పనకు ఎందుచేత సమీక్షలు చేయడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి డిప్యూటీ సి ఎం కలుగజేసుకోకుం టే వర్షాల కాలం నాటికి కాకినాడ కార్పొరేషన్ గతం కంటే ఎక్కువగా ముంపుకు గురయ్యి మరింత అగమ్యగోచరం గా మారే అవస్థలు వర్ణనాతీతంగా వుంటాయన్నారు. సురక్షిత నగరంగా కాకినాడ మెరుగవ్వాలంటే సంపూర్ణ పౌర సౌకర్యాల కల్పనకు ప్రభుత్వఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ సిటీగా అప్ గ్రేడ్ చేసి మాస్టర్ ప్లాన్ చేపట్టాలని కోరారు.

# ఘనంగా నడివీధి గంగమ్మ జాతర ఉత్సవాలు

## ముఖ్య అతిధిగా హాజరైన రాజంపేట తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు, జనసేన నాయకులు అధికారి కృష్ణ




**ప్రజాభూమి ఒంటిమిట్ట:**
ప్రతి ఏటా ఉగాదికి ముందు వచ్చే నడి వీధిగంగమ్మ జాతర ఉత్సవాలు గురువారం గంగమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు కలిసి ఘనంగా నిర్వహించారు ప్రముఖ వ్యాపారి మాడ జయరామ్ కుమారుడు ఎం. జై కృష్ణ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు, జనసేన నాయకులు అతిగారి కృష్ణ విచ్చేశారు ఈ సందర్భంగా ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు అనంతరం ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు చమర్తి అడిగి తెలుసుకుంటూ,వారి ఆదిత్యాన్ని అయన స్వీకరించారు. అంతకుముందు ఒంటిమిట్ట నడివీధి గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తిని రాజంపేట జనసేన నాయకులు అధికారి కృష్ణ బండలాగుడు పోటీలు, అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, జనసేన మండల ముఖ్య నాయకులు, తెలుగు తమ్ముళ్లు టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, టిడిపి ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, టిడిపి సీనియర్ నాయకులు చింతగింజల సుబ్రహ్మణ్యం, చింతరాజు పల్లి సర్పంచ్,బొడ్డే వెంకటరమణ,వైయస్ సర్పంచ్ డాక్టర్ కృష్ణ, అంజి, సన్నీ, పసుపులేటి వెంకటరమణ, రోశయ్య,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభోగంగా శ్రీశ్రీశ్రీ అవధూత నారాయణరెడ్డి యోగీంద్ర స్వాముల వారి 111వ ఆరాధన మహోత్సవములు




**ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం**
బ్రహ్మంగారి మఠం తెలుగుగంగ ప్రాజెక్టు సమీపాన వెలసిన అవధూత శ్రీ శ్రీ శ్రీ నారాయణరెడ్డి స్వాములవారి ఆరాధన మహోత్సవాలు బుధవారం ఉదయం విష్ణు సహస్ర నామము లలితా సహస్రనామము మొదలు శ్రీశ్రీశ్రీ శ్రీనివాసనంద స్వామిజీ వారి పర్యవేక్షణంలో మహా గాయత్రి యజ్ఞము ఏర్పాటు చేసారు. బుధవారము రాత్రి 8 గం?ల నుండి వీరబ్రహ్మేంద్రనగర్ రామాలయం నుండి ఓబులరాజుపల్లె రామాలయం నుండి జెండా మెరవణి మేళా తాళాలు మంగళవాద్యాల నడుమ భక్తి కోలాటాలతో డీ జె డప్పులతో నూనె డబ్బాలతో భక్తులు స్వామి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు మరియు అన్నప్రసాదం స్వీకరించారు. శ్రీనారాయణ స్వామి వారి సన్నిధానమున రాత్రి గం"10:00 లనుండి హరికథా గాన ప్రవీణ, హరికథా భారతి, హరికథా చూడామణి, అనర్గల కంఠామృత, శ్రీమతి సప్పా భారతి భాగవతారిణి ఏలూరు వారిచే గొప్ప హరికథా కార్యక్రమాలతో గుడి అవర్ణం అంతా భక్తుల తో కిటకిటలాడింది. సుదూర ప్రాంతాలనుండి స్వామివారి భక్తులు ఆరాధన మహోత్సవం కు వేలాదిగా తరలి వచ్చారని తెలిపారు.గురువారము శ్రీస్వామి వారికి గజవహన సేవ మహానివేదనము జరిగిందని,బొమ్ము శివనారాయణ రెడ్డి, చైర్మన్ శ్రీ అవధూత నారాయణరెడ్డి స్వామి వారి మఠం ట్రస్టు సభ్యులు తెలియచేసారు.

# వైకాపా నాయకుడిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి



**ప్రజాభూమి, పులివెందుల**
పులివెందుల పట్టణం బాకరాపురంలోని వైకాపా నాయకుడు వీర ప్రతాప్ రెడ్డి పై గురువారం ఉదయం ఆయన నివాసం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు దాడికి బాధపడ్డారు. బాధితుడు కథనం మేరకు వీర ప్రతాపరెడ్డి నివాసం లోకి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు అల్పాహారం చేస్తున్న వీర ప్రతాప్ రెడ్డిని తాము బీటెక్ రవి కి సంబంధించిన వ్యక్తులం అని ఆయన గురించి సోషల్ మీడియా లో తప్పుగా పోస్ట్ చేస్తావా అంటూ వీర ప్రతాప్ రెడ్డిని ఇంటి నుంచి బయటకు తీసుకొచ్చి దాడి కి పాల్పడ్డారని, తాను ఏ పోస్టు పెట్టలేదు అని ఎంత చెప్పినా వినకుండా దాదాపు 25 మంది గుర్తు తెలియని వ్యక్తులు తనపై దాడి చేశారని వీర ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై కేసు నమోదు చేశామని తీసి ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేస్తామని ఎస్ఐ నారాయణ తెలిపారు.

# వైయస్ సుశీలమ్మ నేత్రదానం: ఇద్దరు అంధులకు చూపు



**ప్రజాభూమి పులివెందుల టౌన్**
పులివెందుల పట్టణం చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీ లోని వైయస్ సుశీలమ్మ (84 సంవత్సరాలు) మరణించడం తో ఆమె భర్త వైయస్ ఆనంద్ రెడ్డి, కుమారుడు వైయస్ రాజేష్ రెడ్డి, కుమార్తె లు వైయస్ సునీత, సాధన లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి నివాసం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు, బంధువులు మరణించిన సమయంలో దుఃఖం లో ఉన్నటువంటి కుటుంబ సభ్యులు సమయస్ఫూర్తి తో నేత్రదానానికి అంగీకరించి 9866727534 లేదా 7093204537 లకు సమాచారం ఇస్తే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియా లను సేకరించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు,సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# పేద ముస్లిం 100 కుటుంబాలకు రంజాన్ తోఫా



**ప్రజాభూమి, పులివెందుల**
పులివెందుల పట్టణంలోనిస్థానిక చెన్నారెడ్డి కాలనీ మసీదుసమీపంలోనివాసం ఉంటున్న దాదాపు 100 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి రంజాన్ తోఫా పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ చైర్మెన్ చిన్నప్ప, కోడి రమణ,నూరుల్లా లు పాల్గొని వారి చేతులు మీదుగా పేదలకు తోఫా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ముస్లిం సోదరులు రంజాన్ పండుగను బాగా జరుపుకోవాలని శశికాంత్ రెడ్డి తన సొంత నిధుల తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతో షంగా ఉందన్నారు. ముస్లిం సోదరులు శశికాంత్ రెడ్డిని దీవించారు. అనంతరం ముస్లిం పెద్దలు వారిని దుశ్శాలవాలతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ముస్లిం మతపెద్దలు, వైఎస్సార్సీపీ నాయకులు నిరంజన్ రెడ్డి, ఖాదర్ , షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్ష పదవి ఏకగ్రీవం

## ఉపాధ్యక్ష పదవి దక్కించుకున్న నల్లగొండు లక్ష్మీదేవి

**ప్రజా భూమి ఒంటిమిట్ట:**
ఒంటిమిట్ట మండలం ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు గడ్డం జనార్ధన రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఖాళీ అయిన ఆ పదవికి నేడు ఉప ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.

### నామినేషన్ దాఖలు – నాటకీయ పరిణామాలు

ఈ ఎన్నికల కోసం తొలుత పెన్నా పేరూరు ఎంపిటిసి ముమ్మిడి నారాయణరెడ్డి మరియు రాజుగుడిపల్లె ఎంపీటీసీ నల్లగొండు లక్ష్మీదేవి నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఎన్నిక పోటీ తీవ్రతరంగా మారుతుందనే అంచనాలు వ్యక్తమయ్యాయి. అయితే, ఎన్నికలు ప్రారంభమయ్యే ముందు చివరి నిమిషంలో ముమ్మిడి నారాయణరెడ్డి తన నామినేషన్ను స్వయంగా ఉపసంహరించుకున్నారు. దీంతో నల్లగొండు లక్ష్మీదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ పరిణామాలు స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. నామినేషన్ ఉపసంహరణకు గల కారణాలపై వివిధ ఊహాగానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, కొన్ని వర్గాల రాజకీయ ఒత్తిళ్లు, పరస్పర అంగీకారాలతోనే ఈ పరిణామం చోటుచేసుకుందని అనుకుంటున్నారు.

### కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

ఎన్నిక సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ఎస్ఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు




చేశారు. ఎంపీడీవో కార్యాలయం పరిసరాల్లో పోలీసులు మోహరించి, అనుమతి ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతించారు. అనవసరమైన గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా **ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం వల్ల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.**

**సంబరాలు – లక్ష్మీదేవి హర్షం**

ఏకగ్రీవ ఎన్నిక అనంతరం నల్లగొండు లక్ష్మీదేవి మద్దతుదారులు సంబరాలు జరిపారు. మిఠాయిలు పంచిపెట్టడంతో పాటు, బాణాసంచా పేల్చి హర్షం వ్యక్తం చేశారు. తనను నమ్మి ఆదరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, లక్ష్మీదేవి మాట్లాడుతూ "మండల అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం. ప్రజల సంక్షేమానికి నిబద్ధంగా పని చేస్తాను" అని పేర్కొన్నారు.ఏదేమైనా, నల్లగొండు లక్ష్మీదేవి ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మండలంలో అభివృద్ధి పనులు వేగం గా జరుగుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామివారి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు :

## టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి

**ప్రజాభూమి ఒంటిమిట్ట:**
ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామివారి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి వెల్లడించారు. ఒంటిమిట్టలో జరుగుతున్న పనులను టిటిడి జేఈవోవి. వీర బ్రహ్మాంతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, ఏప్రిల్ 5వ తేదీ నుండి 15 వ తేదీ వరకు జరుగనున్న శ్రీకోదండరామస్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు 5వ తేదీ అంకురార్పణ జరుగ నుందని తెలియజేశారు. ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామ నవమి జరుగనుండగా, 11వ తేదీ శ్రీసీతారాముల కల్యాణోత్సవం జరుగనుందన్నారు. భక్తుల రద్దీ, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. టిటిడిలోని వివిధ విభాగాల అధికారులు ప్రణాళిక బద్ధంగా పనులు చేస్తున్నారని వివరించారు. 2015



నుండి ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణం రాష్ట్ర ప్రభుత్వ పండుగగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తోందని, ఏప్రిల్ 11వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరుపున శ్రీసీతారాములవారికి పట్టువస్త్రాలను సమర్పిస్తారన్నారు. కల్యాణ వేదిక వద్ద భక్తుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలోను, ఆలయ పరిసర ప్రాంతాలలో మరింతగా ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుత్ అలంకరణలు, భక్తులు వీక్షించేలా ఎల్ ఈడీ స్క్రీన్ లను, అన్నప్రసాదాల పంపిణి, భక్తులకు స్వామివారి తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందించేందుకు వీలుగా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శ్రీసీతారాముల కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలియజేశారు. అంతకుముందు అదనపు ఈవోకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అటు తర్వాత ముఖ్యమంత్రివర్యులు వచ్చే మార్గాలను, ఆలయ పరిసరాలు, కల్యాణవేదిక, క్యూలైన్లు, భక్తులకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. అటు తర్వాత జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో చర్చించారుఈ కార్యక్రమంలో సిఈ శ్రీ సత్యనారాయణ, ఎస్ఈ (ఎలక్ట్రికల్) శ్రీ వెంకటేశ్వర్లు, ట్రాన్స్ ఫోర్ట్ జీఎం శేషా రెడ్డి, విజిఓలు రామ్ కుమార్, సదాలక్ష్మి, అన్నప్రసాద విభాగం ప్రత్యేకాధికారి జీవిఎల్ ఎన్ శాస్త్రీ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# పాస్టర్ ప్రవీణ్ మృతిపై నిజా నిజాలను నిగ్గు తేల్చాలి

**ప్రజాభూమి, పులివెందుల**
ప్రవీణ్ పగడాల మరణం మాకు చాలా దుఃఖాన్ని కలిగించిందని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రవీణ్ మృతిపై నిజా నిజాలను నిగ్గుతేల్చి కారకు లైన వారిని కఠినంగా శిక్షించి వారి కుటుంబానికి న్యాయం చేయాలని అలియన్స్ ఫర్ పాస్టర్ డెవలప్మెంట్ ప్రెసిడెంట్ ఆర్.ప్రశాంత్ పేర్కొన్నారు. గురువారం పులివెందుల పట్టణంలోని స్థానిక చెన్నారెడ్డి కాలనీలోని జె.సి.ఎం చర్చిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మరణం మాకు చాలా దుఃఖాన్ని కలిగిం చింది వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు దేవుడే ఆదరణ కలిగించాలని ప్రార్థించుచున్నామని తెలిపారు.ప్రవీణ్ యాక్సిడెం ట్ వల్ల చనిపోయారని అనుకున్నంతలోనే ఇది అనుమానాస్పద మృతి అనే వార్త వెలుగులోకి వచ్చిందని పెద్దలైన వారు అనేకమంది స్వయంగా



అక్కడికి వెళ్లి పరిస్థితులను ప్రత్యక్షంగా చూసి పరిశీలించి ఇది కచ్చితంగా హత్య అని ఉద్దేశ పూర్వకంగా ఆయనను చంపారంటూ తెలియజేస్తున్నారని అన్నారు.ఈ సంఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ విషయంలో అధికారులకు సూచనలు ఇవ్వడం ప్రత్యేకంగా ఒక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి విచారణ చేప ట్టడం, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ విషయంలో స్పందించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. నిక్కచ్చిగా విచారణ జరిపి నిజానిజాలను బయటకు తీయాలని అన్నారు. ఒకవేళ ఈ కేసుని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరిగినట్లయితే ఏ మాత్రం సహించేది లేదని న్యాయము జరిగేంత వరకు పోరాడుతామని ఎంత దూరమైన వెళ్లడానికి వెనకాడేది లేదని మీడియా ద్వారా తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. మన భారతదేశంలో హైందవ సహోదరులు మహమ్మదీ య సహోదరులు క్రైస్తవ సహోదరులు అన్నద మ్ముళ్ల కలిసి మెలిసి జీవిస్తున్న తరుణంలో కొందరు మతోన్మాదులు మత విద్వేషాలను రేకెత్తిస్తూ అనామకులకి మతపిచ్చిని తలకి ఎక్కించి సమాజంలో మతభేదాలను పుట్టిస్తూఉన్నారు. అటువంటివారు పద్ధతి మార్చుకోవాలని లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బి ఉదయ్ కిరణ్, సెక్రటరీ ఓ. దేవరాజు ట్రెజరర్ కృపారాజు, జాయింట్ సెక్రటరీ క్రాంతి రాజ్, పాస్టర్ సి అశోక్, పాస్టర్ కే. డేవిడ్ రాజు పాల్గొన్నారు.

# సాయినాధునికి ప్రత్యేక పూజలు- అన్నదానం

**ప్రజాభూమి పులివెందుల టౌన్**
పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో



పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# వృద్ధులకు అన్నదానం

**ప్రజాభూమి, పులివెందుల**
పులివెందులకు పట్టణానికి చెందిన కోడిదెల ఉస్సేనమ్మమ్మ 2వ వర్ధంతి సందర్భంగా గురువారం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి చారిట బుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం లో ఉస్సేనమ్మ కుమారుడు రిటైర్డ్ తహశీల్దార్ కొడిదెల కుల్లాయప్ప, కోడలు మాబున్ని, మనవడు రాజా, మనవరాలు జాస్మిన్, మునిమనవడు విహన్ లు అన్నదాన కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అల్లుడు బాబ సాహెబ్,కూతురు కుల్లాయమ్మ, ఫిజియోథెరఫీ డాక్టర్ జి. వెంకట రామిరెడ్డి, టీచర్ వెంకట నారాయ ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రామ్ చరణ్ పుట్టిన రోజు వేడుకలు

## - జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్



**ప్రజాభూమి, వేంపల్లె**
జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో గురువారం స్థానిక వేంపల్లి పట్టణంలోని మెగాస్టార్ చిరంజీవి తనయుడు సినీ హీరో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ తన తండ్రి చిరంజీవి ఒక ఆశయానికి తోడ్పాటుగా, ప్రయత్నానికి మద్దతుగా, ఆశయ సాధన కు కార్యకర్తగా, బాబాయ్ కి తగ్గ వారసుడిగా, గొప్ప వ్యక్తిత్వం కలిగిన వాడిని చెప్పారు. మెగాభిమానులను గర్వపడేలా చేస్తున్న గ్లోబల్ స్టార్ కొణిదెల రామ్ చరణ్ కు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికీ పండ్లు కేక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కిరణ్, రమేష్ కుమార్ రెడ్డి, నారాయణ, చెన్నకృష్ణ రెడ్డి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం 15 లక్షల ఆస్తి నష్టం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. తర్లపాడు రోడ్డులోని పులసుబ్బయ్య కాలనీలో పెయింటింగ్ దుకాణంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ సంఘటనలో వెంకటేశ్వర రెడ్డి కి చెందిన సుమారు 15 లక్షల రూపాయలు విలువ చేసే పెయింటింగ్ వస్తువులు, ఇతర సామాగ్రి మంటల్లో కాలిపోయాయని యజమాని వెంకటేశ్వర్ రెడ్డి వాపోయారు.

# జార్జ్ ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం జార్జ్ ఫార్మసీ కళాశాలలో దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ సంస్థచే క్యాంఎ స్త్రైవ్నిర్వహించ బడుతుంది. ఈకార్యక్రమ31వ తేదీ సోమవారం జరగనుంది. ఈ సందర్భంగా, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిముల సతీష్ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. డాక్టర్ సతీష్ మాట్లాడుతూ, దివిస్ లేబరేటరీస్ ఫార్మాస్యూటికల్ రంగంలో ఒక ప్రముఖ సంస్థ. ఈ క్యాంపస్ డ్రైవ్ నిరుద్యోగ యువతకు ఒక గొప్ప అవకాశం. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలి"అని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై. రాజా జయరావు ఈ డ్రైవ్‌లో బీ.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, బీ.ఎస్సీ (కెమిస్ట్రీ), ఎం.ఎస్సీ మరియు బీ.టెక్ విద్యార్థులు పాల్గొనే అర్హత కలిగి ఉన్నారని తెలిపారు2021 నుండి 2024లోఉత్తీర్ణులైనవిద్యార్థులుఇఈ ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తు చేసుకోవచ్చుఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై. రాజా జయరావుడీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సునీత డాక్టర్అశోక్అధ్యాపకులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితునికి మాజీ ఎమ్మెల్యే రాంబాబు పరామర్శ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు తనుబుద్ధి వెంకటేశ్వరరెడ్డికి చెందిన పెయింట్ దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,వైఎస్ఆర్సిపి నియోజక వర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు హుటాహుటిన వెళ్లి ప్రమాదం జరిగిన తీరు,నష్టం గురించి వాకబుచేశారు. బాధితుడు వెంకటేశ్వరరెడ్డితో మాట్లాడారు.

# మహిళల జీవనోపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలి

ప్రజా భూమి ముద్దనూరు



మహిళలు వారి జీవనో ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని రాష్ట్ర పేదరిక నిర్మూలన ఎగ్జిక్యూటివ్అధికారి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం మండల పరిధిలోని వివోఏ లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు ఈ కార్యక్రమానికి విచ్చేసినవిజయవాడ సేర్ఫ్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని మహిళలు ఆర్థిక జీవనోపాదులు గుర్తించడం కోసం మొబైల్ యాప్ ద్వారా వారి అవసరాలు గుర్తించాలన్నారు. అది ఏవిధంగా గుర్తించాలనేది వారికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ .ఐ,బి, డిపిఎం ఫైనాన్స్ ఏపిఎం పెద్దముడియం ఇంచార్జ్ సుబ్బయ్య. ఏ.పి.ఎం ఇబ్రహీం. సీసీలు పాల్గొన్నారు

# ఒంటిమిట్ట మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు పదవి టిడిపి కైవసం

## ఫలించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి రాజకీయం

ప్రజాభూమి ఒంటిమిట్ట:



తెలుగుదేశం పార్టీ కి నారాచంద్రబాబు నాయుడు కి లోకేష్ కి మద్దతు పెరుగుతుంది అని చెప్పడానికే గురువారం వైసీపీ ఎంపీటీసీలు మనకు ఓటు వేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి మేడం విజయ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు ఒంటిమిట్ట మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవి టిడిపి కైవసం చేస్తున్నానంతరం ఆయన విలేకరులతో మాట్లాడారుఆకేపాటి ఎక్కడైనా సరే ఏ పోటీ అయినా సరే రాబోయే రోజులలో మేడా బ్రాండ్ ఎంతో మీకు రుచి చూపిస్తామన్నారుఇదిప్రజల అందరి విజయం మన్నారు ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీలో నాయకులు కార్యకర్తలు మీకు భయపడే వాళ్ళు ఎవరు లేరన్నారు ఇది కోదండ రాముడు ఉన్న ఒంటిమిట్ట ఇక్కడ రావణాసులకు స్థానం లేదు. రాజంపేటలో రామ రాజ్యం తీసుకొస్తా మన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బిలి రాయుడు ఒంటిమిట్ట మండల పరిషత్ మండల ఉపాధ్యక్షురాలు పదవి కైవసంచేసుకోవడంలో ప్రముఖ పాత్ర ఉందన్నారు ఇబ్రహీంపేట ఎంపీటీసీ సుబ్బారెడ్డి మండపల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష, వినోద్ రెడ్డి మదన్ రెడ్డి తులసి దిలీప్ తదితరులు ఎన్నిక సహకరించారు అన్నారు.

# ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజా భూమి ముద్దనూరు

మండల పరిధిలోని చిన్నదుద్యాల సమీపంలో ఆరుగురు పేకాటరాయలను శుక్రవారం పోలీసుల అరెస్టు చేశారు. పోలీసుల సమాచారం మేరకు గ్రామ సమీపంలోని కంప చెట్ల లో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో సీఐ దస్తగిరి ఆదేశానుసారం ఎస్సైమోహిద్దీన్ తన సిబ్బందితో వెళ్లి వారినే అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 4740 రూపాయలు నగదును 52 పేకలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మొయిద్దిన్ తెలిపారు.

# రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్దతు ధరను వినియోగించుకోవాలి బొంతల కృష్ణ

## వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్నంలో ఉన్న,మార్కెట్ యార్డ్ ను,విజిట్ చేయడం, జరిగింది .దాంట్లో భాగంగా మార్కెట్ యార్డ్ ఇన్చార్జి,మాలపాటి వెంకటరెడ్డి గారితో కలిసి సుదీర్ఘంగా రైతుల ,గురించి కొన్ని విషయాలు, చర్చించు కోవడం,జరిగింది. ఇప్పుడు వేసవికాలం వచ్చింది ఈ వేసవికాలంలో. పప్పుదినుసులు కంది పైరు ,అలాగే శనగపైరు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం మన బాధ్యత, అలాగే కర్నూలు జిల్లా, గుంటూరు జిల్లా ,మార్కెట్ యార్డ్ తో మాట్లాడుతూ, ఎక్కడ మనకు గిట్టుబాటు ధర ఉందో ,అక్కడ రైతులకు మేలు జరిగేలా చూడాలని ,చెప్పడంజరిగింది,రైతులు ఇప్పుడు చేతికి వచ్చిన పంట ,కంది కానీ చనగ,కాని దళారీ చేతికి పోకుండా,రైతులు నష్టపోకుండా, మిత్రులకు లాభాదా యకం చేయాల్సిన బాధ్యత , మన ఎన్, డి ,ఏ ప్రభుత్వ ముది ఉంది ,దాంట్లో భాగంగా మన మార్కాపురం అసెంబ్లీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కెట్ యాడ్ లో ఉన్న మూడు గోడౌన్స్ ఒకటి రైస్ పెట్టడం రెండు, మూడు, గోడౌన్స్ రైతులకు ఎరువు స్టోరేజ్ చేయడం కూడా జరిగింది, కందుల నారాయణరెడ్డి. పరిపాలనలో,మార్కెట్ యార్డ్ ను చాలా అభివృద్ధి,చేయడం జరిగింది, రాబోయే రోజులలో రైతు నమ్మకంతో మార్కెట్ యార్డ్ కు రావాలి, మార్కెట్ యార్డ్ ఇన్చార్జిగా చూస్తున్నా మాలపాటి వెంకట్ రెడ్డి ని కలిసి ,చేతికి వచ్చిన పంట ధాన్యం గురించి, ఆయనతో కలిసి చర్చించుకోవాలి అని ఆశిస్తూ రైతులు,లబ్ధి పొందాలని రైతులకు ఒక శుభవార్త మనము పంటలను పిచికారి చేయుటకు డ్రోన్ సహకారంతో ఐదుగురు సభ్యులు ఒక సొసైటీగా రిజిస్టర్ అయ్యి నోటరీ , సంతకం పెట్టిచ్చి మరియు ఎమ్మెల్యే సంతకం పెట్టించి మీరు ఎక్కడైతే చేస్తారు అక్కడ రైతు సహకార సొసైటీలో ఇవ్వవలసినదిగా. కోరుచున్నాము .ఈ సదా అవకాశము ప్రతి ఒక్క రైతు ఈ భాకాశము వినియోగించ కోవలెను ..భారతీయ జనతా పార్టీ నాయకులు మార్కెట్ యార్డ్ ,ఇన్చార్జి. మాలపాటి,వెంకటరెడ్డికి ఒక వినతి పత్రం, ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాలసరోజిని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మద్దెల లక్ష్మి మరియు జిల్లా బిజెపి సెక్రటరీ మొగ్రిబోయిన చిన్నయ్య అలాగే సీనియర్ నాయకులు కామేశ్వరరావు ధన్యవాదాలు.

# గండి క్షేత్రంలో శ్రీ వీరాంజనేయ స్వామి హుండీ లెక్కింపు

ప్రజాభూమి, చక్రాయపేట



రాయలసీమ జిల్లాల్లో పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామివారి హుండీల లెక్కింపు (పరకామణి) కార్యక్రమం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో స్వామి వారి హుండీలు లెక్కించగా రూ. 9,07,554.00 రూపాయలు నగదు, 5.గ్రాముల బంగారు, 3.20 గ్రాములు వెండి వస్తువులు, అన్నదానం హుండీ ద్వారా రూ.14,407 భక్తులు సమర్పించారని తెలిపారు. అధికారులు, దేవస్థానం ఉద్యోగులందరు రాష్ట్ర ఉన్నతాధికారుల సూచన మేరకు సాంప్రదాయ వస్త్రధారణతో పరకామణి నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ భారతి,ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ, ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి, ఆలయ దేవస్థాన మాజీ ఛైర్మన్ కల్లూరు వెంకటస్వామి, ఆలయ పాలక మండలి సభ్యుడు వెంకట రామిరెడ్డి, చక్రాయపేట ఏపీజీ బ్యాంక్ మేనేజర్ భానుచంద్ర, ట్రిపుల్ ఐటీ విద్యార్థులు, ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.పి.ఆర్. విద్యార్థినుల ఇస్రో, ఐసర్ విజ్ఞానయాత్ర

ప్రజాభూమి, హిందూపురం టౌన్




విజ్ఞానశాస్త్ర పరిశోధనల పట్ల విజ్ఞానయాత్రలు ఆసక్తిని పెంచుతాయని హిందూపురం ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.ప్రగతి అన్నారు. కళాశాల అధ్యాపకులు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), తిరుపతిలోని భారతీయ విజ్ఞాన శిక్షణ, పరిశోధన సంస్థ (ఐసర్) లకు విద్యార్థినులను విజ్ఞానయాత్రకు తీసుకువెళ్లిన సందర్భంలో ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు విజ్ఞాన పరిశోధనలు దేశ అభ్యున్నతికి చాలా అవసరమని, డిగ్రీ అనంతరం పరిశోధనల దిశగా ఉన్నత చదువులు అభ్యసించాలని కోరారు. రెండు రోజులపాటు విజ్ఞాన యాత్ర పూర్తిచేసుకున్న అధ్యాపకులు, విద్యార్థినులు గురువారం శ్రీహరికోట నుంచి హిందూపురం తిరుగు ప్రయాణమయ్యారు. భారతీయ విజ్ఞాన శిక్షణ, పరిశోధన సంస్థ (ఐసర్) లోని ప్రయోగశాలలు, ఆధునిక తరగతి గదులను విద్యార్థినులు సందర్శించి, ఐసర్ లో ఉన్న విద్యావకాశాల గురించి ప్రొ ెఎ. స ర్లతో స ం భ ా షి ం చా ర ు. అదేవిధంగా ఇస్రో లోని రాకెట్ లాంచింగ్ ప్యాడ్స్, మిషన్ కంట్రోల్ కేంద్రాలను సందర్శించి, సాంకేతిక నిపుణుల ద్వారా తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. అధ్యాపకులు వెంకటేశులు, రమేష్, సరస్వతి, అశ్వర్థప్ప, సుబ్బరాయుడు, కళావతి, నందిని రెండు సంస్థల్లో ఇంటర్న్షిప్, ఉద్యోగావకాశాల గురించి అధ్యాపకులు, శాస్త్రవేత్తల ద్వారా వివరాలు రాబట్టారు. విజ్ఞానయాత్రకు తీసుకువెళ్లినందుకు కళాశాల ప్రిన్సిపాల్ కు, అధ్యాపకులకు విద్యార్థినులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ‘అనంత”లో ఘనంగా హీరో రామ్ చరణ్ జన్మదిన వేడుకలు

## రామ్ చరణ్ అభిమాన సంఘ జిల్లా అధ్యక్షుడు హుస్సేన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాభూమి, అనంతపురము



గ్లోబల్ స్టార్ సినీ హీరో రామ్ చరణ్ జన్మదిన వేడుకలు అనంతపురం నగరంలో ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అఖిల భారత చిరంజీవి యువత, రాంచరణ్ యువశక్తి శ్రీ రవణంస్వామి నాయుడు ఆదేశాల మేరకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా అనంతపురం నగరంలోని శ్రీ బాలాజీ రెసిడెన్సిలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షుడు భవాని రవికుమార్ విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రామ్ చరణ్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు ఇమామ్ హుస్సేన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 70 మంది మెగా అభిమానులు ఈ శిబిరంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు ఇమా హుస్సేన్ మాట్లాడుతూ, మెగాస్టార్ తనయుడుగా చలనచిత్ర పరిశ్రమలో రామ్ చరణ్ నూతన ఒరవడి సృష్టించారని తెలిపారు. ఆయన ఇలాగే ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, భవిష్యత్తులో చిత్ర పరిశ్రమలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ చిరంజీవి అభిమానులు చలపతి, చంద్రమౌళి, సురేష్, శామీర్, షామీర్, శేషాద్రి, గిరీ, రామంజి, వంశీ, చరణ్, కిషోర్, వెంకీ, సంపత్, వరుణ్, అంబేద్కర్ నగర్ నాగేంద్ర, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహార చెక్కులను అందించిన అటవీశాఖ అధికారులు

ప్రజాభూమి,మార్కాపురం




మార్కాపురం రేంజ్ పరిధిలోని పరిధిలో గొట్టిపడియా బీట్ గుండంచెర్ల బీట్ పరిధిలో రెసుకుక్కల చేత చంపబడిన ఆవులు మరియు (కాల్ఫ్) దూడలకు నష్టపరిహారం క్రింద 7 మంది వ్యక్తులకు నష్టపరిహారంగా 248000 రూపాయలు డిప్యూటీ డైరెక్టర్ మార్కాపురం వారు మంజూరుచేయడమైనది. మార్కాపూర్ రేంజి ఆఫిసరు బి. వరప్రసాద్ వారి ఉత్తర్వుల మేరకు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జి. నాగరాజు గుండంచెర్ల బీటు ఆపిసరు బాలాకుమారి జమ్మనపల్లి వి ఎస్ ఎస్ ఛైర్పర్సన్ వెన్న.శేషిరెడ్డి సమక్షములో లబ్దిదారుల కి చెక్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అడవి లో వన్య ప్రాణులకు ఏటువంటి హాని తలపెట్టకుడదు, అటవీరక్షణలో అటవీ అధికారులకు సహకరించవలేనని తెలిపారు. వన్యాప్రాణులు వలనమీ జంతువులు గాయాలు కలిగిన కాని చంపబడిన,అటవీ అధికారులకు వెంటనే తెలుపగలరన్నారు. అటవీ అధికారుల అనుమతి లేకుండా అడవి లోకి ప్రవేశించ కూడదని ఉచ్చులు,వలలు, కలిగి వున్నా అడవికి నిప్పు పెట్టే పనులు చేసిన వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 కింద కేసులు నమోదు చేయబాధతాయాని తెలిపారు. అడవి రక్షణలో మీ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.

# తిరు మన్యం మురళి గణిత ఉపాధ్యాయులు సేవలు అభినందనీయం

## ఘనంగా పదవి విరమణ మహోత్సవం

ప్రజా భూమి,రామచంద్రాపురం



రామచంద్రపురం మండలంలోని కమ్మ కండ్రిగ చేకూరి నాగమ నాయుడు ఎర్రమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత మాస్టారుగా పనిచేస్తూ పదవి విరమణ పొందుతున్న తిరు మన్యం మురళి పదవి వివరణ మహోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహిం చడం జరిగింది. సన్మాన మహోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గణిత ఉపాధ్యాయులుగా మురళి సేవలు అభినందనీయమన్నారు. ఎంఈఓ-2 జయ వేలు మాట్లాడుతూ గణిత విద్యా బోధన విద్యార్థులు కనుగుణంగా సులభ పద్ధతిలో బోధించేవారని కొనియాడారు. సన్మాన గ్రహీత మురళి ప్రసంగిస్తూ చక్కటి క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించుకొని లక్ష్యాలు నిర్దేశించుకుని లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్ రచించిన విద్యార్థుల ప్రగతి పథం ధ్యాసగా .. వారి ఉజ్వల భవితవ్యం శ్వాసగా. అన్న సన్మాన కవితా గానాన్ని ఉపాధ్యాయ బృందంతో సమర్పించారు. పూర్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.వాగ్దేవి మాట్లాడుతూ విద్యార్థులతో సన్నిహితంగా తనదైన శైలిలో మెలకువలను ప్రదర్శిస్తూ విద్యార్థుల ప్రగతికి బాటలు వేశారని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ మాట్లాడుతూ చక్కగా చదువుకొని డాక్టర్లుగా, ఇంజనీర్లుగా ఎదగాలన్నారు. చివరగా సన్మాన గ్రహీత కు పూలమాలలు శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సంఘ నాయకులు, బంధువులు మిత్రులు, ఆత్మీయులు తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ చిట్టిబాబు, దిలీప్ కుమార్, శ్రీనివాసులు విజయలక్ష్మి ,భార్గవి, బాలి ప్రసాద్ విశ్వనాథం సుబ్రహ్మణ్యం. ముని రాజ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677